మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com
epaper.manananationalistvoice.com
ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 266 06 మంగళవారం అక్టోబర్ 2026 పేజీలు :12 వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్ధత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక RNI : TGTEL/25/A4284
పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది.
రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

## పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఇంద్రకీలాద్రిపై
# ప్రధాని మోదీ పేరిట పూజలు



- మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం
- పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఎంపీ లింగమనేని రమేశ్ పూజల నిర్వహణ
- అమ్మవారికి విశిష్టమైన ఖడ్గమాల అర్చన జరపనున్న ఎంపీ
- ప్రధానికి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్ష

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని విజయవాడ ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 7వ తేదీన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రధాని మోదీ పేరిట ఈ పూజా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేశ్ .

మిగతా 2 లో

## రక్షకులే రాక్షసుల్లా మహిళలపై అరాచకాలకు పాల్పడుతున్నారని
# కాంగ్రెస్ అగ్రనేత
### రాహుల్‌గాంధీ



ప్రశ్నించే మహిళలను చూసి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మహిళలను అణచివేసే ధోరణి ఢిల్లీలో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు. ఢిల్లీ పోలీసులు ఇటీవల మహిళలపై దాడులు, దురుసు ప్రవర్తనకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.బాధితులకు న్యాయం చేయాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇటీవల జర్నలిస్టులు షహీన్ ఖాన్, నఫీసా ఖాన్‌లతో జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియోను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. పోలీసులు దురుసుగా ప్రవర్తించారని జర్నలిస్టులు తనతో చెప్పి ఆవేదన వ్యక్తంచేశారని రాహుల్ తెలిపారు.

మిగతా 2 లో

## ఫ్యూచర్ సిటీలో విదేశీ వర్సిటీల క్యాంపస్‌లు..
# ప్రత్యేక పాలసీకి తెలంగాణ సర్కార్ ప్లాన్



అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థల ఏర్పాటుకు తెలంగాణ కీలక చర్యలుఫ్యూచర్ సిటీలో ప్రముఖ విదేశీ యూనివర్సిటీల క్యాంపస్‌లు ఏర్పాటుకు ప్రత్యేక పాలసీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాలు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్'పైనా సమీక్ష తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. ఫ్యూచర్ సిటీలో ప్రముఖ విదేశీ యూనివర్సిటీల క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక .

మిగతా 2 లో

# మీ టైమ్ పాస్ కోసం నా పేరు వాడుకోవద్దు..
### నాకు పదవులపై వ్యామోహం లేదు బండ్ల గణేశ్

- తన పేరును వాడుకుని ఇబ్బంది పెట్టొద్దని కోరిన బండ్ల గణేశ్
- తనకు పదవులు, హోదాలపై ఎలాంటి ఆశ లేదని వెల్లడి
- మీ టైమ్‌పాస్ కోసం నా జీవితంతో ఆడుకోవద్దంటూ విజ్ఞప్తి
- చేతులెత్తి వేడుకుంటున్నానంటూ సోషల్ మీడియాలో పోస్ట్



ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన పేరును అనవసర ప్రచారాలకు, చర్చలకు వాడుకోవద్దని, తన జీవితానికి అన్యాయం చేయొద్దని ఆయన చేతులెత్తి వేడుకున్నారు. ఈ మేరకు సోమవారం ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది.తనకు ఎలాంటి పదవులపైనా, హోదాలపైనా ఆసక్తి లేదని

మిగతా 2 లో

## 'బీసీ సీఎం ప్రకటన కాంగ్రెస్ మొక్కుబడి మాటే'..
# మహేష్‌గౌడ్ వ్యాఖ్యలపై దూదిమెట్ల విమర్శలు



। రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి వస్తారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ చేసిన ప్రకటన హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ నేత, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్ విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీసీ ఓట్లను ఆకర్షించేందుకే కాంగ్రెస్ ఈ ప్రకటన చేశారని ఆరోపించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించుకున్నారని బాలరాజ్‌యాదవ్ గుర్తుచేశారు. అలాంటప్పుడు బీసీ సీఎం వస్తారని మహేష్‌గౌడ్ చెప్పడం కేవలం మొక్కుబడి ప్రకటనేనని అన్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌కు 36 నెలలు పూర్తయినా అందులోని హామీల్లో ఎన్ని అమలు చేశారో .

మిగతా 2 లో

# సీఎం రేవంత్, నటిపై అసభ్య పోస్టులు

- సీఎం రేవంత్, నటి సురేఖావాణిపై అసభ్యకర పోస్ట్
- 'డిగ్‌టీవీ తెలుగు' ప్యారడీ ఎక్స్ ఖాతాపై కేసు
- సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత
- సీఎం ప్రతిష్ఠకు, నటి గౌరవానికి భంగం కలిగించేలా పోస్ట్
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



2 లో

## సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్‌ను
# ప్రకటించిన ట్రంప్



న్యూయార్క్: కృత్రిమ మేధపై విధానాలను నిర్ణయించేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ (ట్రంప) ఓ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. దానికి సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్ అని పేరు పెట్టారు. ఆదివారం తన సోషల్ మీడియాలో ఈ విషయాన్ని ఆయన ప్రకటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భద్రతపై ఇటీవల ప్రపంచవ్యాప్తంగా చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్థానం తమ ప్రభుత్వం సూపర్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. నేషనల్ ఇంటెలిజెన్స్ డైరక్టర్ జే క్లేటన్ ఆ బృందానికి నాయకత్వం వహించనున్నట్లు చెప్పారు.అన్ని ప్రభుత్వ సంస్థలు, ప్రజా ప్రయోజన గ్రూపులు, మౌళికరూపకర్తలు, ఏఐ కంపెనీల సహకారంతో సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్ పనిచేస్తుందని ట్రంప్ తెలిపారు. ఎస్ఐఎఫ్ తన నివేదికను త్రివిధ దళాలతో పాటు దేశాధ్యక్షుడికి సమర్పిస్తుందనన్నారు. సూపర్ ఇంటెలిజెన్స్‌లో అమెరికా లీడింగ్‌లో ఉండాలన్న ఉద్దేశంతో ఆ దళాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. అమెరికా ప్రజల ప్రయోజనాలను రక్షిస్తామని, అలాగే దేశ ప్రజల జీవితాలను మెరుగుపరుస్తామన్నారు.ఏఐ ఫోర్స్‌ను క్రియేట్ చేయనున్నట్లు గత నెలలో ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కాస్త.. సూపర్ ఇంటెలిజెన్స్‌గా మార్చేశారు.

# సీఎం రేవంత్, నటిపై అసభ్య పోస్టులు

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినీ నటి సురేఖావాణిని కించపరిచేలా సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్టు తీవ్ర వివాదాస్పదమైంది. ఈ వ్యవహారంపై టీపీసీసీ సోషల్ మీడియా విభాగం రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది కైలాశ్ సజ్జన్ హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.'డిగ్‌టీవీ తెలుగు (డిగ్‌టీవీ ప్యారడీ)' పేరుతో ఉన్న ఓ ఎక్స్ ఖాతాలో సీఎం రేవంత్ రెడ్డి, నటి సురేఖావాణి చిత్రాలను మార్ఫింగ్ చేసి, అసభ్యకరమైన వ్యాఖ్యలతో పోస్ట్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పోస్ట్ ఉద్దేశపూర్వకంగా ముఖ్యమంత్రి వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయడంతో పాటు, ప్రభుత్వంపై ప్రజల్లో ద్వేషాన్ని రెచ్చగొట్టేలా ఉందని ఆరోపించారు.అలాగే ఒక మహిళా నటి గౌరవానికి భంగం కలిగించేలా ఈ చర్యకు పాల్పడ్డారని కైలాశ్ సజ్జన్ తన ఫిర్యాదులో స్పష్టం చేశారు. సీఎంను అవమానించడంతో పాటు, నటిని కించపరిచేలా ఉన్న ఈ పోస్టుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఫిర్యాదు స్వీకరించిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు సంబంధిత ఎక్స్ ఖాతా నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించి, నిందితులను గుర్తించే పనిలో ఉన్నట్లు తెలిపారు.

# పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఇంద్రకీలాద్రిపై

మొదటిపేజీ తరువాయి

ఈ పూజలను నిర్వహిస్తున్నారు.2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రధాని మోదీ ప్రజా ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి నుంచి 2014లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, 25 ఏళ్లుగా తన సేవలను దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు. ఈ మైలురాయిని పురస్కరించుకుని, ప్రధాని మోదీకి అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు లభించాలని, ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ ఈ పూజలు జరపనున్నారు. దేశాన్ని 'వికసిత్ భారత్' లక్ష్యం వైపు నడిపిస్తున్న ఆయన నాయకత్వం మరింత బలోపేతం కావాలన్నది ఈ పూజల ముఖ్య ఉద్దేశం.ఈ సందర్భంగా అక్టోబర్ 7వ తేదీ తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారి అంతరాలయంలో అత్యంత విశిష్టమైన 'ఖడ్గమాల అర్చన'ను ప్రధాని పేరిట జరపనున్నారు. జగద్గురువు ఆది శంకరాచార్యులు ఇంద్రకీలాద్రిపై ప్రతిష్ఠించిన శ్రీచక్రానికి ఖడ్గమాల స్తోత్రంతో పూజలు నిర్వహిస్తే అమ్మవారి అనుగ్రహంతో పాటు ఆధ్యాత్మిక శక్తి, రక్షణ, శాంతి, సంకల్పసిద్ధి కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ప్రధాని మోదీ నిరంతర దేశ సేవకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆయన నాయకత్వంలో భారతదేశం మరింత సుసంపన్నమైన, ఆత్మనిర్భర దేశంగా ఎదగాలన్న సంకల్పంతో ఎంపీ లింగమనేని రమేశ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజల ద్వారా ప్రధానికి సంపూర్ణ ఆరోగ్యం, శక్తి సామర్థ్యాలు లభించాలని ఆకాంక్షించారు.

## ఫ్యూచర్ సిటీలో విదేశీ వర్సిటీల క్యాంపస్‌లు..

మొదటిపేజీ తరువాయి

పాలసీ రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. తెలంగాణను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.ఇప్పటికే యూనివర్సిటీ ఆఫ్ లండన్, యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్‌తో పాటు మరో నాలుగు అంతర్జాతీయ యూనివర్సిటీలు ఫ్యూచర్ సిటీలో క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపినట్లు అధికారులు సీఎస్‌కు తెలిపారు.విదేశీ వర్సిటీలను ఆహ్వానించడం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, పెట్టుబడులకు అవకాశం కల్పించడం, అనుమతులు సులభతరం చేయడం, విద్యా కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలను పాలసీలో చేర్చాలని సంజయ్ జాజు సూచించారు. తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ప్రతిపాదిత వర్సిటీల ప్రతినిధులతో చర్చలు జరిపి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నాటికి ఈ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని సూచించారు.ఇదే సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్'పైనా సమీక్షించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దశలవారీగా ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2027 డిసెంబర్ నాటికి 67 పాఠశాలలను పూర్తి చేయాలని, 2028 జూన్ నాటికి ఈ సంఖ్యను 87కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఒక్కో పాఠశాలను సుమారు 26 ఎకరాల్లో నిర్మించనున్నారు. క్రీడా మైదానాలు, హాస్టళ్లు, సిబ్బంది క్వార్టర్లు, ఆధునిక వంటశాలలు, డిజిటల్ తరగతి గదుల వంటి సదుపాయాలు కల్పించనున్నారు. నిర్మాణ పనులను క్రమం తప్పకుండా సమీక్షించి, నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు.

## నాకు పదవులపై వ్యామోహం లేదు బండ్ల గణేశ్

మొదటిపేజీ తరువాయి

బండ్ల గణేశ్ స్పష్టం చేశారు. "దయచేసి మీ టైమ్‌పాస్ కోసం నా పేరు వాడి, నా జీవితానికి అన్యాయం చేయొద్దని చేతులెత్తి నమస్కరిస్తున్నాను. నాకు ఎలాంటి పదవుల మీద, హోదాల మీద, మరే విషయాల మీదా ఎలాంటి వ్యామోహం కానీ, ఆశ కానీ లేదు. లేనిపోని విషయాలు మాట్లాడి నా పేరును ఉపయోగించి నాకు ఇబ్బందులు కలిగించొద్దని మనస్ఫూర్తిగా రిక్వెస్ట్ చేస్తున్నాను" అని గణేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.బండ్ల గణేశ్ తాజా ట్వీట్ ఎవరిని ఉద్దేశించి చేసిందో స్పష్టత లేకపోయినప్పటికీ, సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## 'బీసీ సీఎం ప్రకటన కాంగ్రెస్ మొక్కుబడి మాటే'..

మొదటిపేజీ తరువాయి

చెప్పాలని డిమాండ్ చేశారు. 200 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇస్తామని చెప్పి కేవలం 41 పదవులను మాత్రమే బీసీలకు ఇచ్చారని ఆరోపించారు. బీసీలకు కాంగ్రెస్ తక్కువ ఇచ్చి ఎక్కువగా ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు.బీసీ సీఎం కావాలంటే మెజారిటీ ఎమ్మెల్యేలు బీసీలుగా ఉండాలని బాలరాజ్‌యాదవ్ అన్నారు. నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కాంగ్రెస్‌కు 34 మంది ఎమ్మెల్యేలు ఉంటే వారిలో ఇద్దరే బీసీలు ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం 15 మంది సభ్యులున్న మంత్రివర్గంలోనూ ఇద్దరే బీసీ మంత్రులు ఉన్నారని అన్నారు. ఇటీవల కాంగ్రెస్ ఎంపిక చేసిన ఇద్దరు రాజ్యసభ సభ్యులూ అగ్రవర్ణాలకు చెందినవారేనని, లోక్‌సభ సీట్లలోనూ బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆరోపించారు. కర్ణాటకలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన సిద్ధరామయ్యను సీఎం పదవి నుంచి తొలగించి ఓసీని సీఎం చేశారని ఆయన విమర్శించారు. తెలంగాణలోనూ రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలోని పద్మశాలి సామాజికవర్గానికి చెందిన వ్యక్తి పదవిని తొలగించారని ఆరోపించారు.

## పుష్యమి నక్షత్రం సందర్భంగా చిన్నారులకు స్వర్ణామృత బిందువులు

**తూప్రాన్, అక్టోబర్ 5. మన నేషనలిస్ట్ ప్రతినిధి:**

తూప్రాన్ సరస్వతీ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో పుష్యమి నక్షత్రం సందర్భంగా సోమవారం ఉదయం చిన్నారులకు స్వర్ణామృత బిందువుల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్య క్రమాన్ని ట్రస్ట్ ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ లయన్ డాక్టర్ సి.ఆర్. జానకిరామ్ చిన్నారులకు స్వర్ణామృత బిందువులు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, శారీరక--మానసిక వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సమాజ సేవలో భాగంగా సరస్వతీ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.కార్యక్రమంలో అర్.ఎస్.ఎస్ ఖండ వ్యవస్థా ప్రముక్ తాటి వెంకటేష్, స్వర్ణమృత పాషణ నిర్వాహకులు సిరికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటనకు సర్వం సిద్ధం

-అధికారుల సమన్వయంతో పర్యటనను విజయవంతం చేయాలి- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

-దేశంలోనే తొలిసారి.. NH-765 వెంట 35 వేల జీడిమామిడి మొక్కలు

-రామాయంపేటలో భారీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



**మెదక్, అక్టోబర్ 5. మన నేషనలిస్ట్ ప్రతినిధి:**

రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా రేపు (మంగళవారం) మెదక్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. గవర్నర్ పర్యటనను విజయవంతం చేసేం దుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచిం చారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఈ నెల 6న జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు.

**దేశంలోనే వినూత్నమైన జీడిమామిడి ప్లాంటేషన్**

పర్యటనలో భాగంగా రామాయంపేట--సిద్దిపేట మధ్య చీఎ-765ఐ+ జాతీయ రహదారి వెంట 35 వేల జీడిమామిడి మొక్కలు నాటే భారీ కార్యక్రమాన్ని గవర్నర్ ప్రారంభించనున్నారని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారి వెంట ఒకేసారి ఇంత భారీ స్థాయిలో జీడిమామిడి మొక్కలు నాటడం దేశంలోనే తొలిసారి అని పేర్కొన్నారు. జాతీయ రహదారి వెంబడి అందుబాటులో ఉన్న భూమిని ఉత్పాదకంగా వినియో గించడంతో పాటు పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సాయంత్రం 3.30 గంటలకు రామాయంపేటలోని అమోఘ్ హోటల్ సమీపంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సాయంత్రం 3.30 నుంచి 4.30 గంటల వరకు కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ వివరించారు.

**ఐడీఓసీలో నషా ముక్త్ భారత్ ర్యాలీ**

గవర్నర్ మధ్యాహ్నం ల2.30 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లికి చేరుకుంటారు. 2.40 గంటలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించే నషా ముక్త్ భారత్ ర్యాలీని ప్రారంభిస్తారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. 2.50 గంటలకు ఐడీఓసీలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను సందర్శించి, స్వయం సహాయక సంఘాల సభ్యులతో భేటీ అవుతారు. అనంతరం నూతనంగా ఎన్నికైన భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమావేశమవుతారు. 3 గంటలకు ఐడీఓసీ నుంచి రామాయంపేటకు బయలుదేరి, 3.30 గంటలకు జీడిమామిడి మొక్కల ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు.

**పటిష్ట భద్రతా ఏర్పాట్లు**

జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశం అనంతరం అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్డీఓ రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇతర అధికారులు ఐడీఓసీలో గవర్నర్ పర్య టనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీ లించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి జో జి, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, సంక్షేమ అధికారి హేమాభార్గవి, డీఎస్పీ ప్రసన్నకుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తూప్రాన్ మండల స్థాయి గురుపూజోత్సవం

## ఉపాధ్యాయుల సేవలు సమాజానికి దిక్సూచి

**తూప్రాన్, అక్టోబర్ 5. మన నేషనలిస్ట్ ప్రతినిధి:**



అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తూప్రాన్ మండల స్థాయి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. తూప్రాన్‌లోని లక్ష్మీ గార్డెన్స్‌లో మధ్యాహ్నం 2 గంటలకు మండల విద్యాధికారి డా. పార్వతి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. విద్యార్థుల జీవితాలకు విద్యాబుద్ధులు నేర్పుతూ, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల పాత్ర సమాజంలో ఎంతో కీలకమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, దేశభక్తి వంటి సుగుణాలను పెంపొందించడంలో ఉపాధ్యా యులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఉపాధ్యాయుడు సమాజ నిర్మాణానికి శిల్పి అని పేర్కొంటూ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల అంకితభావం, నిరంతర కృషి ప్రశంసనీయమన్నారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా తూప్రాన్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి బొంది రజని హాజరై ఉపాధ్యా యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని సన్మానించడం ద్వారా సమాజంలో గురువుల పట్ల మరింత గౌరవభావం పెంపొం దుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి సమతా రెడ్డి, తూప్రాన్ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు శ్రీ గొల్లపల్లి సంతోష్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో అభినం దించారు. గురుపూజోత్సవ కార్యక్రమం ఉపాధ్యా యులు, విద్యాశాఖ సిబ్బంది మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# పిఆర్సి నీ ప్రకటించి అమలు చేయాలి

### జీవో 317 బాధితుల విముక్తికి జీవో 190 అమలు చేయాలి -- జీవో 25ను సవరించాలి

### ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత నివారణకు విద్యా వాలంటీర్లను నియమించాలి.

### టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న నారాయణ

**రాజన్న సిరిసిల్ల మన నేషనలిస్ట్**




చందుర్తి మండలంలోని వివిధ పాఠశాలల్లో టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న నారాయణలు మాట్లాడుతూ..ఉద్యోగ, ఉపాధ్యా యులకు రావాల్సిన పీఆర్సీని ప్రకటించి వెంటనే అమలు చేయాలన్నారు. 2023 జులై నుండి ఇప్పటివరకు మూడు సంవత్సరాలు గడుస్తున్న తరుణం లో ఉద్యోగ, ఉపాధ్యా యులు నిరాశ నిస్పృహలకు గురవుతున్నా రన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కాల యాపన చేయకుండా పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి అమలు చేయా లన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలన్నారు. 30 నుండి 35 సంవత్సరాల పాటు ఉద్యోగిగా సేవ చేసిన రిటైర్డ్ అయినా పెన్షనర్ల బెనిఫిట్స్‌ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలపై ప్రభావం చూపుతున్న +ూ 25 సవరించాల న్నారు. +ూ 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.ప్రభుత్వం ఇప్పటికైనా కాలయాపన చేయకుండా ఉద్యోగ, ఉపాధ్యా యుల సమస్యలన్నింటినీ సాను కూలంగా స్పందించి పరిష్కరించాలని ఈ సందర్భంగా బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న నారాయణ, చందుర్తి మండల టిఆర్టిఎఫ్ నాయకులు ఈగ శ్రీనివాస్, బండ నరసయ్య, బోయినపల్లి మండల అధ్యక్షుడు చిలకపాటి రాజశేఖర్, బోయినపల్లి ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 145 దరఖాస్తులు

## అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**కరీంనగర్ మన నేషనలిస్ట్**

పాత కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 145 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఇక నుండి కొత్త కలెక్టరేట్ లో "ప్రజావాణి "**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వచ్చే వారం నుండి నూతన కలెక్టరేట్ (×ణూజ) మీటింగ్ హాల్ లో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే సోమవారం నుండి నూతన కలెక్టరేట్ సమావేశ మందిరం పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని, ప్రజావాణి కార్యక్రమం అక్కడే నిర్వహిస్తామని పేర్కొన్నారు.



# ఘనంగా గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి వేడుకలు

**కరీంనగర్ మన నేషనలిస్ట్ అక్టోబర్ 5,**

కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన కార్మిక పక్షపాతి, సామాజిక సేవకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) అని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతిని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ ప్రగతికి కార్మికులే పునాది అనే బలమైన విశ్వాసంతో పనిచేసిన గొప్ప వ్యక్తి అని, కార్మికులకు "డిగ్నిటీ ఆఫ్ లేబర్" గౌరవం లభించాలనే భావనతో వెంకటస్వామి చేసిన సేవలను పలువురు కొనియాడారు. సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు విశేషంగా కృషి చేశారని, ప్రతి మనిషి మనుగడకు ఆహారం, దుస్తులు, నివాసం అత్యంత ముఖ్యమైనవని గుర్తించి, పేదలు, గుడిసెల్లో నివసించే ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.



# న్యాయవాదులపై దాడులు జరగడం శోచనీయం....!

## -కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్.

**కరీంనగర్ మన నేషనలిస్ట్**

న్యాయవాదుల సంరక్షణ చట్టం వచ్చినా కూడా దాడులు జరగడం చాలా శోచనీయమని కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ విచారం వ్యక్తం చేసారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో బోదాసు రమేష్ అనే న్యాయవాదిపై జరిగిన దాడి సందర్భంగా సోమవారం కరీంనగర్ జిల్లా కోర్టు లో విధుల బహిష్కరణ చేసి నిరసన వ్యక్తం చేశారు.న్యాయం కోసం పోరాటం చేసే క్రమంలో న్యాయవాదుల పైనే దాడులు జరిగితే ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందనే విషయాన్ని సమాజం గమనించాలని అన్నారు.ఇలాంటి దాడుల సంస్కృతి ఇలాగే కొనసాగితే విజ్ఞాన వంతులు న్యాయవాదులు వృత్తికి రాలేరని భాదను వ్యక్తం చేసారు. దాడులకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చట్టరిత్యా చర్యలు రమేష్ పై నమోదైన కౌంటర్ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం దృష్టి సారించాలని నిరసన లో పాల్గొన్న పలువురు సీనియర్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.సంయుక్త కార్యదర్శి సుంకె దేవకిషన్,క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శి సీనియర్ బెజ్జంకి శ్రీకాంత్,ఈసి సభ్యులు చెల్లోజు భూమాచారి,ఏ.రాములు,చౌడమల్ల వీరస్వామి,బి శంకర్,మహేందర్,బి.శ్రీకాంత్,శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు.




# రెడ్ క్రాస్ నూతన కార్యవర్గానికి కలెక్టర్ దిశానిర్దేశం

## -ఎన్నికైన రెండో రోజే జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలవడం

### -మూడో రోజు గవర్నర్‌తో పరిచయ కార్యక్రమానికి ఏర్పాట్లు-సేవా కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, అక్టోబర్ 5. మన నేషనలిస్ట్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గం ఎన్నికైన రెండో రోజే జిల్లా కలెక్టర్‌ను కలిసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ తిరుమలేష్, వైస్ చైర్మన్ గైనిభైటి వేణుగోపాల్ గౌడ్, ట్రెజరర్ శ్రీవాత్సవ్ వినోద్ కుమార్, స్టేట్ ఎం.సి. మెంబర్ గోడ రాజేందర్, జిల్లా ఎం.సి. సభ్యులు లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, డి. మహేష్, డి. విజయభాస్కర్, ఇప్ప సాయికుమార్, జి. మారుతి, తుంగ ప్రేమ్ కుమార్, ఆరేళ్ల అరవింద్ గౌడ్, బి. ప్రవీణ్ కుమార్, ఏ. శివకుమార్, బి. దేవేందర్ గౌడ్లు కలెక్టర్‌ను కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

**సభ్యుల పరిచయం.. భవిష్యత్ కార్యాచరణపై చర్చ**

ముందుగా నూతన కార్యవర్గ సభ్యులను ఒక్కొక్కరినీ కలెక్టర్‌కు పరిచయం చేశారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టనున్న సేవా కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను చైర్మన్ డాక్టర్ తిరుమలేష్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేసే అంశాలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.

**గవర్నర్‌తో పరిచయ కార్యక్రమానికి ప్రత్యేక స్టాల్**

రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాతో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న పరిచయ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ తరఫున ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. స్టాల్ ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, ప్రజా సేవా కార్యక్రమాలను గవర్నర్‌కు వివరించేలా ఏర్పాట్లు చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా అభివృద్ధి అధికారి రమేష్ కుమార్ను కలిసి గవర్నర్ పర్యటన సందర్భంగా స్టాల్ ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు.












**టీబీ రోగులకు పోషకాహార కిట్లు**

తదుపరి జిల్లా వైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ నవ్యలతో నూతన కార్యవర్గ సభ్యులు సమావేశమయ్యారు. జిల్లాలోని టీబీ రోగులకు నాణ్యమైన పోషక విలువలు కలిగిన కిట్లను అందించేందుకు చేపట్టాల్సిన చర్యలు, అవసరమైన ఏర్పాట్లపై సమీక్షించారు.

**రెండో రోజే గవర్నర్‌తో భేటీ.. సభ్యుల్లో ఉత్సాహం**

రెడ్ క్రాస్ సొసైటీకి నూతనంగా ఎన్నికైన రెండో రోజే రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాతో పరిచయ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం తమకు ఎంతో ప్రత్యేకమైన సందర్భమని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. గవర్నర్ సమక్షంలో రెడ్ క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాలను వివరించే అవకాశం లభించడం ఒక సువర్ణావకాశంగా వారు భావిస్తున్నారు. ప్రజా సేవే ప్రధాన లక్ష్యంగా, రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేసి జిల్లాలోని అవసరమైన వర్గాలకు అండగా నిలిచేలా సమష్టిగా పనిచేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# పెండింగ్ నోటీసుల హియరింగ్ త్వరగా పూర్తి చేయండి

**-పక్కా ప్రణాళికతో ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టిన జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు**

**-100 శాతం ప్రక్రియ పూర్తయ్యేలా మరింత దృష్టి సారించాలి**

**-నోటీసులపై తదుపరి చర్యలు ఆలస్యం కాకుండా చూడాలి..**

**-బిసి సంక్షేమ శాఖ కమిషనర్, ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయా దేవి**

**కరీంనగర్, బ్యూరో మన నేషనలిస్ట్**

**అక్టోబర్ 5:**

కరీంనగర్ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న నోటీసుల హియరింగ్‌ను నిర్ణీత సమయంలోగా త్వరగా పూర్తి చేయాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయా దేవి సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నోటీసులపై తదుపరి చర్యలు ఎలాంటి జాప్యం లేకుండా చేపట్టాలని ఆదేశించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, డి. శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో బాల మాయా దేవి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.

**జిల్లా కలెక్టర్, యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు**

కరీంనగర్ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను పక్కా ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తున్న జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, జిల్లా యంత్రాంగాన్ని బాల మాయా దేవి ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేసి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ఆకట్టుకుంది. కరీంనగర్, హుజూ రాబాద్, చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాల వారీగా ప్రక్రియ పురోగతి, పెండింగ్ అంశాలను వివరించారు. మిగిలిన ప్రక్రియను కూడా త్వరగా పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.

**పెండింగ్ నోటీసులపై ప్రత్యేక దృష్టి**

ఎస్ఐఆర్‌లో భాగంగా నోటీసులు అందుకున్నప్పటికీ నిర్ణీత సమయంలో హియరింగ్ కు హాజరుకాని ఓటర్ల విషయంలో బీఎల్‌ఓలు మరోసారి వారి ఇళ్లకు వెళ్లాలని బాల మాయా దేవి సూచించారు. వారికి నోటీసులు అందించి, అవసరమైన వివరాలు, ధ్రువీకరణ పత్రాలను సేకరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. నోటీసులపై తదుపరి చర్యలు ఆలస్యం కాకుండా క్షేత్రస్థాయిలో ఈఆర్వోలు,




ఏఈఆర్వోలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఓటర్లకు అందించిన ప్రతి నోటీసుకు సంబంధించిన వివరాలను పక్కాగా రికార్డు చేసి, ఫైలింగ్ నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విచారణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు.

**అర్హత కలిగిన ప్రతి ఓటరుకు చోటు**

అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా ఓటర్ల జాబితాలో చోటు కోల్పోకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని బాల మాయా దేవి సూచించారు. నోటీసులు సంబంధిత ఓటర్లకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని ఈఆర్వోలు, ఏఈఆర్వోలు ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, ఓటర్లకు అవసరమైన పత్రాలు, నోటీసులకు సంబంధించిన అంశాలపై స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిశీలించి పరిష్కరించాలని బాల మాయా దేవి ఆదేశించారు. ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

**ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నాం**

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా యంత్రాంగం ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించిందని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా నిబంధనల ప్రకారం ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి నోటీసుల పరిశీలన, సంబంధిత పత్రాల స్వీకరణ, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పూర్తి చేస్తున్నారని తెలిపారు. పెండింగ్ నోటీసుల పరిష్కారంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ, మిగిలిన ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, డి. శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో షర్మిల, తహసీల్దార్లు, అసిస్టెంట్ ఈఆర్వోలు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వంతో ప్రభుత్వ పాఠశాలకు అండగా అశోక్

## -దర్దేపల్లి పాఠశాలకు రూ.15 వేల విలువైన హెచ్‌పీ ప్రింటర్ బహుకరణ

## -రిటైర్మెంట్ వేళ సేవా స్ఫూర్తి.. విద్యార్థుల భవిష్యత్తుకు బాసట

**జనగామ జిల్లా, అక్టోబర్ 5 (మన నేషనలిస్ట్):**

ప్రభుత్వ పాఠశాలలు కేవలం విద్యను అందించే కేంద్రాలు మాత్రమే కాదు.. సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే వేదికలు. అలాంటి విద్యాలయాల అభివృద్ధికి సమాజం నుంచి అందే చిన్న సహాయం సైతం విద్యార్థుల ప్రగతికి పెద్ద బలంగా నిలుస్తుంది. ఇదే సందేశాన్ని ఆచరణలో చూపించారు దర్దేపల్లి వాస్తవ్యులు, పాలకుర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల టెంపుల్ కాలనీ ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం శ్రీ ఇమ్మడి అశోక్. దర్దేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సుమారు రూ.15 వేల విలువైన హెచ్‌పీ ప్రింటర్‌ను స్వచ్ఛందంగా బహుకరించి తన సేవాభావాన్ని చాటుకున్నారు.

విద్యా, పరిపాలనా అవసరాలకు ఉపయోగకరం పాఠశాలలో విద్యార్థుల విద్యా కార్యకలాపాలతో పాటు వివిధ పరిపాలనా అవసరాలకు ప్రింటర్ ఎంతో ఉపయోగపడనుంది. అవసరమైన విద్యా సామగ్రి, పత్రాలు, ఇతర ముద్రణ పనులను సులభతరం చేయడంలో ఇది దోహదపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల అవసరాన్ని గుర్తించి అశోక్ ముందుకు వచ్చి అందించిన సహాయం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

**'చిన్న సహాయం.. పెద్ద స్ఫూర్తి'**

విద్యార్థుల భవిష్యత్తు కోసం సమాజం అందించే ప్రతి సహాయం ఒక గొప్ప పెట్టుబడేనని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అశోక్ అందించిన ప్రింటర్ పాఠశాలకు ఉపయో గకరంగా ఉండటమే కాకుండా, ప్రభుత్వ విద్యాసంస్థలకు సమాజం అండగా నిలవాలనే స్ఫూర్తిని కలిగిస్తుందని అన్నారు. విద్యాభివృద్ధి బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరిదని ఈ కార్యక్రమం చాటిచెప్పిందని పేర్కొన్నారు.

**రిటైర్మెంట్ వేళ ఘన సన్మానం**

ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న ఇమ్మడి అశోక్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించింది. ఉద్యోగ జీవితంలో రిటైర్మెంట్‌కు చేరువైన సమయంలోనూ విద్యార్థుల



కోసం తనవంతు సహాయం అందించడం అభినందనీయమని ఉపాధ్యా యులు తెలిపారు. సేవా భావంతో పాఠశాలకు అండగా నిలిచిన అశోక్‌కు ఉపాధ్యా యులు, విద్యార్థుల తరపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

సమాజ భాగస్వామ్యమే ప్రభుత్వ పాఠశా లలకు బలం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజలు, పూర్వ విద్యార్థులు, దాతలు భాగస్వాములు కావడం ద్వారా విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించవచ్చని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. విలువైన వస్తువులను అందించడం కంటే.. విద్యార్థుల అవసరాన్ని గుర్తించి సరైన సమయంలో సహాయం చేయడం మరింత గొప్పదనే సందేశాన్ని అశోక్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవగిరి సూర్యప్రకాష్, ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు బి.ఉప్పలయ్య, పోగు వెంకటనర్సయ్య, కె.వనజరాణి ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం, కె.శ్రీనివాస్, రజిత, ఉమారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహా వరుణ యాగంలో యావన్మంది భక్తులు పాల్గొనండి

**గంపలగూడెం మన నేషనలిస్ట్**




సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నెమలి గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయము నందు మంగళ వారం నాడు మహా వరుణ యాగం నిర్వహించబడుతుందని యావన్మంది భక్తులు ఈ వరుణ వేగములో పాల్గొని పునీతుల కావాలని శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య కోరారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశానుసారం దేశంలో, రాష్ట్రం లో, గ్రామాలలో అతివృష్టి అనా వృష్టి తొలగించి పాడిపంటలు సమృద్ధిగా ప్రసాదించుటకు మంగళ వారం నాడు ఉదయం 6:45 గం నుండి ఉదయం 10:30 గంటల వరకు ఆలయములో మహా వరుణ యాగం నిర్వహించ బడుతుందని, ఈ యాగము లో యావన్మంది భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య విజ్ఞప్తి చేశారు.

# గంపలగూడెం మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలి

**గంపలగూడెం మన నేషనలిస్ట్**

ఎల్ నినో ప్రభావం వలన రైతులు పొలాలు సాగు చేయక, సాగు చేసిన పొలాలకు వర్షాలు లేక పైరు పాడైపోయి నష్టపోయిన రైతాంగం, పోయిన నెలలో వచ్చిన అర్నాబ్ తుఫాను వల్ల పత్తి మిరప చేలు దెబ్బతిన్నాయని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి , మండల రైతు సంఘం అధ్యక్షులు చెరకు వీరారెడ్డి అన్నారు. ఎల్ నినో ప్రభావం వలన పైరు నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలని, గంపలగూడెం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నాడు గంపలగూడెం మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహసిల్దార్ కు వినతిపత్రాన్ని అందించినట్లు మండల సిపిఎం పార్టీ నాయకులు మల్లవరపు కుటుంబరావు, జానపాటి వెంకటేశ్వరరావు, మీసాల గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ జనార్ధనా చారి, ఎం గోపాల్ రావు, నాళ్ల చినసత్యం బాబు, ఎం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.




# తుంగతుర్తిలో మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం

తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన మట్టిపెల్లి సోమ్మక్క గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఏఐసీసీ సభ్యులు, నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. తుంగతుర్తి గ్రామపంచాయతీ 2వ వార్డు మెంబర్ ఎల్లబోయిన శ్రీకాంత్ నాయుడు ఆధ్వర్యంలో సోమ్మక్క కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చారు. అనంతరం వారి కుటుంబానికి మానవతా దృక్పథంతో 50 కేజీల బియ్యం సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కటకం వెంకటేశ్వర్లు, గునిగంటి రమేష్, తూము వెంకట్ తదితరులు పాల్గొని, బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.




# మహిళా సంక్షేమం, విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## --ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్, అక్టోబర్-05 మన నేషనలిస్ట్**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సోమవారం సుల్తానాబాద్‌లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద రూపాయలు 6.94 కోట్ల రుణాల చెక్కును అందజేశారు. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, పెట్రోల్ బంకులు, ఇందిరమ్మ బస్సులు, మహిళా క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని కమిటీ సభ్యులకు సూచించారు.అనంతరం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో హరే రామ హరే కృష్ణ ట్రస్టు భాగస్వామ్యంతో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనం అందిస్తోందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి డెబ్బై కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. రెండు వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. విద్యారంగం, మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా కాకా వెంకటస్వామి 97వ జయంతి వేడుకలు

## -విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్

**సుల్తానాబాద్, అక్టోబర్-05 మన నేషనలిస్ట్**

స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ ముద్దుబిడ్డ కాకా గడ్డం వెంకటస్వామి తొంభై ఏడవ జయంతి వేడుకలను సోమవారం సుల్తానాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని కాకా వెంకటస్వామి విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాకా వెంకటస్వామి చేసిన సేవలను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు స్మరించుకున్నారు. పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ప్రజా సేవలో కాకా వెంకటస్వామి చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణ, మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాకా వెంకటస్వామి అభిమానులు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# టైగర్ జోన్ పేరుతో ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు.

## -డా. చుంచు రాజ్ కిరణ్

## పెద్దపల్లి ఐ ఆదిలాబాద్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 5 అక్టోబర్ (మన నేషనలిస్ట్)**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోకావ్వాల్ టైగర్ జోన్ ను రద్దు చేయాలని గత 43 రోజులుగా అంబేద్కర్ విగ్రహం వద్ద రిలేనిరాహార దీక్ష చేస్తున్న శ్రీరాముల భూమాచారికి మద్దతుగా సోమవారంజనసేన పార్టీ పెద్దపల్లి ఐఆదిలాబాద్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ . డా. చుంచు రాజ్ కిరణ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలతో కలిసి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టైగర్ జోన్ వలన సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ,వెంటనే ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టి ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిని 10 కిలోమీటర్లు తగ్గించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు.. 43 రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం మురిమడుగు గ్రామంలో నీ సత్యసాయినగర్ ఎస్ సి కాలనీని కూడా సందర్శించారు. దళితుల ఇళ్లకు సమీపంలో అటవీశాఖ అధికారులు కందకాలు తవ్వడం సరికాదని, కందకాలలో పడి ఎవరైనా ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతే అందుకు అటవీశాఖ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి, ఇళ్లకు సమీపంలో తవ్విన కందకాల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పై రెండు సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పెద్దఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు ఆవుల సాగర్ ,పవన్ కళ్యాణ్ ,ఏ చరణ్, మండల నాయకులు మూగల వెంకటేష్,, బి. రాజ్ వెంకట్, బి. రాజేందర్, సంజీవ్, టి. బద్రి, సురేష్ గౌడ్, స్వరాజ్, సిద్ధార్థ, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.



# దోస పహాడ్ లో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**పెన్ పహాడ్ , అక్టోబర్ 5 మన నేషనలిస్ట్:**

మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామంలో సోమవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ వల్లంపట్ల సైదమ్మ లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ వల్లంపట్ల సైదమ్మ లింగయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, రేషన్ సరుకులు ప్రతి ఒక్క లబ్ధిదారునికి సక్రమంగా అందాలనే ఉద్దేశంతో ఈ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ పరిధిలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆమె పేర్కొన్నారు. రేషన్ పంపిణీలో పారదర్శకత కోసం ఈ కార్డులు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరికుప్పల రాములు, పంచాయతీ కార్యదర్శి జానీ వర్మ, రేషన్ డీలర్ మల్లెపల్లి పుష్పావతి, పంచాయతీ వార్డు సభ్యులు గద్దల నాగయ్య, వనపట్ల గోవర్ధన్, బోలక బిక్షం అమ్మ, గ్రామ పెద్దలు దొంగరి రవికుమార్, కొండేటి రాములు, గద్దల సైదులు ,దొంగరి రజినీకాంత్, అమ్మ అదర్స్ కమిటీ చైర్మన్ కరణం సత్యవతి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సూర్యాపేట జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కొండగడుపుల ప్రవీణ్ కుమార్




ఎన్ఎస్ యూఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్, రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకట స్వామి ఆదేశాల మేరకు, సూర్యాపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన కొండ గడుపుల ప్రవీణ్ కుమార్.. రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తన నియామకానికి సహక రించినందుకు మంత్రికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లాలో ఎన్ఎస్‌యూఐని మరింత బలోపేతం చేయడంలో ప్రవీణ్ కుమార్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా తోడ్పడాలని మంత్రి ఈ సందర్భంగా నూతన అధ్యక్షునికి సూచించారు.

# లారీ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం

## -సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య

**సుల్తానాబాద్, అక్టోబర్-05 మన నేషనలిస్ట్**

రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న లారీ డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య పిలుపునిచ్చారు. సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని పూసాల పెద్దమ్మ గుడి వద్ద రైస్ మిల్లు లారీ డ్రైవర్ల యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తాండ్ర అంజయ్య మాట్లాడుతూ, రైస్ మిల్లుల్లో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న లారీ డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 6 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు చట్టబద్ధంగా దక్కాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. వారాంతపు సెలవులు, పండగ సెలవులు అమలు చేయడంతో పాటు కార్మిక చట్టాలను యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రైస్ మిల్లులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న లారీ డ్రైవర్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యూనియన్ ద్వారా నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం రైస్ మిల్లు లారీ డ్రైవర్ల యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా తాండ్ర అంజయ్య, అధ్యక్షుడిగా పోగుల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా జంగా తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా మంజూరు అహ్మద్ బేగ్, కాసర్ల మహేందర్‌రెడ్డి, రబ్బాని, మజహర్, మునీర్, ఆసంపల్లి శంకర్, మాతంగి శంకర్, దాసరి సంతోష్, వాజీద్ అలీ, కొల్లూరి అంజయ్య, నజీర్, మల్లేష్, సారయ్య, ఇమ్రాన్ తదితరులను ఎన్నుకున్నారు..



# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## -200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల-రెండున్నర ఏళ్లలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి డబ్బై కోట్లు ఖర్చు చేశాం

## -గత ప్రభుత్వంలో పది సంవత్సరాలు పాఠశాలల అభివృద్ధికి నోచుకోలేదు-రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





**సుల్తానాబాద్ అక్టోబర్ -05 మన నేషనలిస్ట్**

ఎలిగేడు మండలం రాములపల్లి వద్ద రెండు వందల కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను సంబంధిత అధికారులు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మత బేధాలు లేకుండా అన్ని కులాలు, అన్ని మతాలు ఒకే వేదికపై పెద్ద ఎత్తున విద్యా భ్యాసం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి రెండు వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత రెండున్నర సంవత్సరాలలో పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి డబ్బై కోట్లు నిధులు మంజూరు చేసి పాఠశాల భవనాలు, మరుగుదొడ్లు ప్రహరీ గోడలు నిర్మించడం జరిగిందని, గత ప్రభుత్వంలో పది ఏళ్లు పరిపాలన చేసిన అప్పటి ఎమ్మెల్యే ప్రభుత్వ స్కూళ్లను ఏ మాత్రం పట్టించుకోకుండా తన ప్రైవేటు పాఠశాలలపైనే దృష్టి పెట్టారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు విమర్శించారు. ఈ సందర్భంగా ఎలిగేడు మండలంలోని రామునిపల్లెలో రెండు వందల కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలను సోమవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారు అని అన్నారు. అందులో భాగంగా రామునిపల్లె లో ఇంటర్నేషనల్ స్కూల్ కు దీటుగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జరుగుతుందని రెండు వేల ఐదు వందల ఆరవై మంది పిల్లలకు విద్య అందించడంతో పాటు హాస్టల్, ప్లే గ్రౌండ్, డైనింగ్ హాల్ నిర్మించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు పేద పిల్లలు, మధ్యతరగతి పిల్లలు కార్పొరేటు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే వారికి టీపీఎఫ్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ లలో దేశంలోని ఇరవై తొమ్మిది రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి మన రాష్ట్రంలోనే మిడ్ డే మీల్స్ తో పాటు అల్పాహారం కూడా గత రెండు మాసాల క్రితం ప్రారంభించడం జరిగింది అన్నారు. టిఫిన్ తో పాటు మూడు రోజులు పాలు మూడు రోజులు రాగి జావా కూడా ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థులకు హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం కూడా ప్రారంభించడం జరిగింది అన్నారు. స్వాతంత్రం వచ్చి ఎనభై సంవత్సరాలు అయిన ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు కాలేదని మన రాష్ట్రంలోనే ప్రారంభించుకోవడం జరిగింది అన్నారు. ఈ రాష్ట్రంలోని విద్యార్థులకు మంచి విద్యతో పాటు పౌష్టికారమైన ఆహారం అందించేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వేలాది కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో నర్సరీ ఎల్ కేజీ చదివే పిల్లలకు ముప్పై వేల నుంచి నలభై వేలు సంవత్సరానికి ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఉపాధ్యాయులు కూడా నిష్ణాతులై బీఈడీ పట్టాలు పొంది ఉంటారని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని, సీఎం రేవంత్ రెడ్డి పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేస్తూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు విద్యా విధానంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పన ధ్యేయంగా సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్ లు , మండల పార్టీ అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచులు, సిద్ధి తిరుపతి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పుట్టిన ఊరును మర్చిపోను

## -వైకుంఠ రథం అందజేత

## -పడగంటి లలిత సంగమేశ్వర్.

**మన నేషనలిస్ట్/చిన్నశంకరంపేట: అక్టోబర్ 4**

పుట్టినరోజు మర్చిపోకుండా తాను సంపాదించిన దానిలో కొంత దానిని గ్రామానికి అందించాలని ఉద్దేశంతో ఖాజాపూర్ గ్రామానికి చెందిన పడకంటి లలితా సంగమేశ్వర్ తెలిపారు. ఆదివారం మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కి అందించారు. రామయంపేటలో సాందిపనివేదగురుకులకొన్నియెండ్ల క్రితం పాఠశాలను స్థాపించి వైదిక ధర్మాన్ని అధ్యాపకులచే విద్యార్థులకు బోధిస్తున్నారు.గోశాల నిర్మించారు. పుట్టిన ఊరికి ఏదో చేయాలని తపనతో ఇంతకుముందు వాటర్ ప్లాంట్ నిర్మించి తల్లిదండ్రుల పేరు మీద ఖాజాపూర్ గ్రామంలో శుద్ధి యంత్రం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందిస్తున్నారు. సర్పంచ్ బాలస్వామి కోరిక మేరకు వైకుంఠ రథం గ్రామానికి అందజేశారు. గ్రామానికి ఎటువంటి సహాయ సహకారమైన అందిస్తానని సంగమేశ్వర్ తెలిపారు. గ్రామానికి వైకుంఠ రథం అందజేసినందుకు గ్రామస్తులు,పాలక వర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నే బాలస్వామి, పాలకవర్గ సభ్యులు కుంట నరేష్, దేవేందర్. తిగుళ్ల బాలయ్య,సబిత, రామకళ,షేక్ రెడ్డి. హేమలత. మంజుల గ్రామస్తులు పాల్గొన్నారు.




# గార్లలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేభోయిన శ్రీనివాస్

**గార్ల, అక్టోబర్ 5 (మన నేషనలిస్ట్):**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, డయాలసిస్ రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని సిపిఐ పార్టీ నాయకులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేభోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ గార్ల మండలంలోని డయాలసిస్ రోగులు చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు తరచూ ప్రయాణాలు చేయడం వల్ల ఆర్థిక భారం పెరుగుతోందన్నారు.గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తే మండలంలోని రోగులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలోని ఆక్సిజన్ ప్లాంట్‌ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని, విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అవసరమైన వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగం రమేష్, ధూపాటి జనార్ధన్, కట్టేభోయిన బిక్షమయ్య, బాదం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యతండాలో ఉచిత కంటి వైద్య శిబిరం

**గీసుగొండ మండలం అక్టోబర్ 05, మన నేషనలిస్ట్.**

వరంగల్ గీసుగొండ మండలం సూర్యతండా గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో సూర్యతండా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సేవాలాల్ గోర్ బంజారా ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సూర్యతండా గ్రామ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర ఆధ్వర్యంలో డా. సుస్మిత కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్యులు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వివిధ కంటి సమస్యలను గుర్తించారు. కంటి శస్త్రచికిత్స అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు తదుపరి చికిత్స, ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను అందించారు.అదేవిధంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు శిబిరంలో పాల్గొని గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి తగిన వైద్య సలహాలు, సూచనలు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయిలోనే వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరానికి గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కొమురవెల్లి భాస్కర్

## -మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక

**సుల్తానాబాద్, అక్టోబర్-05 మన నేషనలిస్ట్**

సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం పట్టణంలోని వైశ్య భవన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కొమురవెల్లి భాస్కర్ వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం సభ్యులు, నాయకుల సమక్షంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించి నూతన కమిటీని ప్రకటించారు.ఈ ఎన్నికల ప్రక్రియకు జిల్లా కార్యదర్శి అల్లంకి లింగమూర్తి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేలా నూతన కమిటీ పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షుడిగా కొమురవెల్లి రామ్మూర్తి, సెక్రటరీగా పుల్లూరి రమేష్, క్యాషియర్‌గా కొమురవెల్లి కేబీ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే శ్రీ వాసవి మాత దేవాలయం చైర్మన్‌గా చకిలం మారుతి, సెక్రటరీగా నార్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలిగా పల్ల అపర్ణను ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కొమురవెల్లి భాస్కర్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, ఆర్యవైశ్యుల ఐక్యతకు కృషి చేయాలని వారు కోరారు..







# ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి.

## ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**గార్ల, అక్టోబర్ 5 (మన నేషనలిస్ట్):**



గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.సోమవారం గార్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యేక అధికారి దేశీరామ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందనన్నారు.సర్పంచులు గడపగడపకు వెళ్లి ప్రజలను కలుస్తూ సమస్యలను తెలుసుకోవాలని , వాటి పరిష్కారానికి అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి పనులు చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల కోసం నిబద్ధతతో పనిచేస్తేనే ప్రజల మన్ననలు పొందడంతో పాటు తిరిగి గెలిచే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లోని ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆక్రమణలకు గురికాకుండా 'ప్రభుత్వ స్థలం' అని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ శారదను ఆదేశించారు.సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి, చేపట్టిన కార్యక్రమాలపై వివరించారు. విద్యుత్ సరఫరా, మిషన్ భగీరథ అంశాలపై సర్పంచులు పలు సమస్యలను ప్రస్తావించారు. గ్రామాల్లో అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాలని, లూజ్ వైర్లను సరిచేయడంతో పాటు విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నించగా, 15 రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. వ్యవసాయ, వైద్య, విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, ఐకేపీ, నీటిపారుదల, హౌసింగ్ తదితర శాఖలపై అధికారులు వివరాలు వివరించారు అనంతరం రాంపురం హై లెవెల్ బ్రిడ్జిని పరిశీలించి త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, ఎంపీడీవో మంగమ్మ, తహసీల్దార్ శారద, ఎంఈఓ మంకిడి వీరభద్రరావు, ఎంపీఓ శ్రీలక్ష్మి, కవిత, కార్యాలయ సిబ్బంది, 20 గ్రామపంచాయతీల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట ఆర్టీసీ డిపోను నిర్వీర్యం చేయొద్దు

-తగ్గించిన బస్సు సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలి-ప్రజా రవాణాను బలోపేతం చేయాలి: వంగల రాగసుధ

**నర్సంపేట అక్టోబర్ 05,మన నేషనలిస్ట్.**

వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో నుంచి వివిధ ప్రాంతాలకు నడుస్తున్న బస్సు సర్వీసులను క్రమంగా తగ్గించడంపై అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ, జిల్లా కార్యదర్శి కనకం సంధ్య ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న జనాభా, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాల్సిన ప్రభుత్వం.. ఉన్న సర్వీసులను తగ్గించడం సరికాదని అన్నారు. ఈ మేరకు సోమవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంద జేశారు. అనంతరం వంగల రాగ సుధ, కనకం సంధ్య మాట్లాడుతూ.. నర్సంపేట--నిజామాబాద్ మార్గంలో గతంలో 15 నుంచి 17 వరకు బస్సు సర్వీసులు ఉండగా ప్రస్తుతం గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు. ఆదిలాబాద్, శ్రీశైలం, భద్రాచలం తదితర సుదూర మార్గాల్లోనూ బస్సు సర్వీసులు తగ్గినట్లు పేర్కొన్నారు.నర్సంపేట డిపోకు చెందిన సుమారు 10 నుంచి 20 బస్సులను ఇతర డిపోలకు తరలించినట్లు సమాచారం ఉందని, దీనిపై ఆర్టీసీ అధికారులు స్పష్టత ఇవ్వడంతో పాటు పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. సిబ్బందిని, బస్సులను తగ్గిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

**సిబ్బంది కొరతతో ఇబ్బందులు**

పదవీ విరమణలు, బదిలీల కారణంగా నర్సంపేట డిపోలో డ్రైవర్లు, కండక్టర్ల కొరత ఏర్పడిందన్నారు. సుమారు 18 మంది ఔట్‌సోర్సింగ్ కండక్టర్లను తొలగించినట్లు సమాచారం ఉందని, దీనిపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాలని కోరారు. సిబ్బంది కొరత కారణంగా బస్సు సర్వీసులు తగ్గే పరిస్థితి ఏర్పడకుండా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరిగిందని, అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచి అదనపు సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు విరుద్ధంగా సర్వీసులను తగ్గించడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

**పూర్తి గణాంకాలను వెల్లడించాలి**

నర్సంపేట డిపోకు సంబంధించి గత ఏడాది ఉన్న మొత్తం బస్సుల సంఖ్య ఎంత, ప్రస్తుతం ఎన్ని బస్సులు ఉన్నాయి, ప్రతి మార్గంలో గతంలో ఎన్ని బస్సులు నడిచాయి, ప్రస్తుతం ఎన్ని నడుస్తున్నాయి, ప్రతి మార్గంలో రోజుకు ఎన్ని పర్యాయాలు బస్సులు తిరుగుతున్నాయి, ఎన్ని సర్వీసులను రద్దు చేశారు, ఎన్ని బస్సులను ఇతర డిపోలకు తరలించారు అనే వివరాలను అధికారులు బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డిపోలో ప్రస్తుతం పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్ల సంఖ్య, ఖాళీగా ఉన్న పోస్టులు, ఎంతమంది పదవీ విరమణ పొందారు, ఎంతమంది బదిలీ అయ్యారు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిలో ఎంతమందిని తొలగించారు అనే పూర్తి సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు.

**తగ్గించిన సర్వీసులను పునరుద్ధరించాలి**



నర్సంపేట--నిజామాబాద్ మార్గంలో గతంలో ఉన్న 15 నుంచి 17 బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్, శ్రీశైలం, భద్రాచలం తదితర సుదూర మార్గాల్లో తగ్గించిన సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఇతర డిపోలకు తరలించిన బస్సులను తిరిగి నర్సంపేట డిపోకు తీసుకురావడంతో పాటు కొత్త బస్సులను కేటాయిం చాలని అన్నారు. గ్రామీణ ప్రాం తాలు, మండల కేంద్రాలకు విద్యా ర్థులు, ఉద్యోగులు, మహిళలకు అనుకూలంగా ఉదయం, సాయంత్రం అదనపు పర్యాయాలు నడపాలని సూచిం చారు. నర్సంపేట నుంచి వరంగల్, హనుమకొండ, హైదరాబాద్, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం తదితర ముఖ్య ప్రాంతాలకు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజా రవాణాను బలోపేతం చేయకుండా బస్సు సర్వీసులను తగ్గిస్తే ప్రజలు ప్రైవేటు వాహనాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రాగసుధ అన్నారు. దీంతో ప్రయాణ ఖర్చులు పెరగడంతో పాటు భద్రతపరమైన సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రజా రవాణా ప్రజల హక్కు అని, అది కేవలం వ్యాపార వ్యవహారం కాదని పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల ప్రజలకు ఆర్టీసీ బస్సులే ప్రధాన రవాణా ఆధారమని తెలిపారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, మార్కెట్ అవసరాల కోసం ప్రతిరోజూ వందలాది మంది నర్సం పేట, వరంగల్, హనుమకొండ తదితర ప్రాంతాలకు ప్రయాణిస్తున్నారని అన్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపోను నిర్వీర్యం చేయకుండా బలోపేతం చేయాలని, బస్సులను తగ్గించడం కాకుండా పెంచా లని, సిబ్బందిని తగ్గించడం కాకుండా నియమించాలని, ఉన్న మార్గాలను మూసివేయకుండా అవస రమైన కొత్త మార్గాలను ప్రారం భించాలని ప్రభుత్వాన్ని, ఆర్టీసీ అధి కారులను డిమాండ్ చేశారు. నర్సంపేట ప్రజల రవాణా హక్కుల కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి కనకం సంధ్య, జిల్లా సహాయ కార్యదర్శి మార్త సుధ, జిల్లా కమిటీ సభ్యురాలు గణిపాక బిందు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి దేశ భవిష్యత్తు కోసం సాదుల పవన్ కుమార్

**నంగునూరు మన నేషనలిస్ట్:**

నంగునూరు: యువత రాజకీయాల్లోకి రావాలని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని సిద్దిపేట జిల్లా యూవజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు. నంగునూరు మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ మండల రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. మండల, గ్రామ స్థాయిలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లాలో యువజన కాంగ్రెస్ నిర్మాణాన్ని పూర్తి చేసి, మండలాల వారీగా బలమైన నాయకత్వాన్ని తయారు చేయాలని చెప్పారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సాదుల పవన్ కుమార్ సూచించారు.యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండీ వాహబ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ముఖ్యంగా యువత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి మద్దతుగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను గ్రామాల్లో వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ చైర్మన్ రాశిద్, ఆత్మా కమిటీ జిల్లా డైరెక్టర్ అజ్మత్, జిల్లా మైనారిటీ నాయకులు ఆతిఫ్, యువజన నాయకులు మంగళారపు వెంకటేష్, సిద్రం బాను,సాయికుమార్,మహేష్ ,అఖిల్,నవీన్, రాజు, విగ్నేష్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యపై స్పందించిన సుందర్ చారిటబుల్ ట్రస్ట్

హైలెవల్ వంతెన గుంతకు ఏల సుందర్ ఆధ్వర్యంలో మరమ్మతులు

**దేవరుప్పుల అక్టోబర్5 మన నేషనలిస్ట్**

దేవరుప్పుల మండల కేంద్రంలోని హైలెవల్ వంతెనపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతకు సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకుడు ఏల సుందర్ స్వచ్ఛందంగా మరమ్మతులు చేయించారు. ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి తక్షణమే స్పందించిన ఆయన, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచనల మేరకు ఈ పనులు చేపట్టారు వంతెనపై గుంత ఏర్పడి నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీనిపై వచ్చిన వార్తలకు స్పందించిన ఏల సుందర్ సోమవారం జేసీబీని ఏర్పాటు చేసి గుంత వద్ద పగిలిన కాంక్రీట్ పెచ్చులను తొలగించి, ప్రాంతాన్ని చదును చేయించారు అనంతరం గుంతలో కాంక్రీట్ పోయించి మరమ్మతులు పూర్తి చేయించారు. పదవిలో లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తూ ముందుకు రావడాన్ని స్థానికులు అభినందించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల వాహనదారులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.

## తొర్రూర్ ఇండియా కూటమి నాయకులు.

**తొర్రూర్ అక్టోబర్ 05(మన నేషనలిస్ట్)**

ఇండియా కూటమి నాయకుల సూచనల మేరకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూర్ అఖిలపక్ష పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సర్ ప్రక్రియ ఓటర్ల జాబితా తయారు చేసే క్రమంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒంటెద్దు పోకడల వల్ల చాలామంది ఓట్లను కూలిపోయే ప్రమాదం ఉన్నందున ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా 18 సంవత్సరములు నిండిన యువతి యువకులకు ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించాలని విధంగా ఉండాలని రాజ్యాంగబద్ధంగా కల్పించగా లేనిపోని అభ్యంతరాలతోఎలక్షన్ కమిషన్ ఏకపక్ష నిర్ణయాలతో చాలామంది ఓట్లు కోల్పోతున్నారని దీనికి నిరసనగా జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని తొర్రూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కాంగ్రెస్ సిపిఐ సిపిఐ ఎంఎల్ బహుజన సమాజ్ పార్టీ బీసీ సంఘాల నాయకులు కలిసి ఐకమత్యంతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కూరగాయల మార్కెట్ అన్నారం రోడ్డు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ బస్టాండ్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో తొర్రూర్ చైర్మన్ తూనం .శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ ముద్దసాని సురేష్, తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరు రవీంద్రా చారి, మేకల కుమార్ ,జక్క .మహబూబ్ రెడ్డి, దొంగరి.శంకర్, బిజ్జాల. అనిల్ కుమార్, మాజీ చైర్మన్ మంగళపల్లి. రామచంద్రయ్య, చిత్తలూరి. శ్రీనివాస్, చెవిటి.సధాకర్, సిపిఐ నాయ కులు విశ్వేశ్వరరావు, బందు. మహేందర్,




హోమ.బిక్షపతి,గణపురం. లక్ష్మణ్, సిపిఐఎంఎల్ మాస్ లైన్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి. రవి, డివిజన్,అధ్యక్షులు.ముంజంపల్లి వీరన్న, ఆలకుంట్ల సాయిలుబహుజన సమాజ్ పార్టీ నాయకులు ప్రసాద్, మైనారిటీ నాయ కులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అఖిలపక్ష పార్టీ నాయకులు పాల్గొని ఓట్ చోరీ జరగకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రతిపక్ష నేత,రాహుల్ గాంధీ, ఏఐసీసీఅధ్యక్షులు. మల్లికార్జున కర్గే , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్,గౌడ్, రాష్ట్ర, అఖిలపక్ష, నాయకుల సూచనల మేరకు అందరికీ ఓటు హక్కు కల్పించే వరకు పోరాడుతామని తెలిపారు.

# వారధి ప్రతిభా పోటీల్లో నెక్కొండ గురుకుల విద్యార్థినుల సత్తా

## -డిబేట్ పోటీలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి..-

## ముగ్గురు విద్యార్థినులకు రూ.30 వేల నగదు పారితోషికం

-వ్యాసరచనలోనూ మెరిసిన విద్యార్థినులు.. అభినందించిన ప్రిన్సిపాల్ జి శ్రీదేవి, అధ్యాపక బృందం

**నెక్కొండ 05 అక్టోబర్ మన నేషనలిస్ట్**

విద్యతో పాటు సృజనాత్మకత, వక్తృత్వం, రచనా నైపుణ్యాలను పెంపొందించడంలో నెక్కొండ తెలంగాణ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) విద్యార్థినులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. వారధి ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే వారధి ప్రతిభా పోటీలు--2026 లో నెక్కొండ గురుకుల విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించారు. డిబేట్ కాంపిటిషన్‌లో పదో తరగతి విద్యార్థినులు ఈదునూరి వెన్నెల, బొడ్డుపల్లి సాత్విక, కుర్మగడ్డల సుదీక్ష పాల్గొని రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి పాఠశాలకు, నెక్కొండ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. విజేతలుగా నిలిచిన ముగ్గురు విద్యార్థినులకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పున మొత్తం 30 వేల రూపాయలు నగదు పారితోషికాన్ని వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా వ్యాసరచన పోటీలో పాల్గొన్న జి లహరి, బి రుత్విక, వి



వైష్ణవి ప్రశంసా పత్రాలతో పాటు నగదు పారితోషికాన్ని అందుకున్నారు. విద్యార్థినులు సాధించిన ఈ విజయాలు పాఠశాల ప్రతిభకు, అధ్యాపకుల కృషికి నిదర్శనమని పలువురు అభినందించారు. ఈ పోటీలకు గైడ్ గా వ్యవహరించిన డి రజితను, విద్యార్థినులకు సహాయ సహకారాలు అందించిన అధ్యాపక బృందాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ జి శ్రీదేవి, అకాడమిక్ ఇన్‌చార్జి మమత, ఏటీపీ జి ధర్మ లను అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలను ప్రతి ఏటా నిర్వహిస్తున్న వారధి ఫౌండేషన్ ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినుల విజయంతో నెక్కొండ గురుకుల పాఠశాలలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. చదువుతో పాటు పోటీ ప్రపంచంలోనూ తమ సత్తా చాటుతున్న గురుకుల బాలికల ప్రతిభకు ఇది మరో నిదర్శనమని ఉపాధ్యాయులు, విద్యార్థులు పేర్కొన్నారు.

# పట్టుబడిన అంతర్ రాష్ట్ర దొంగలు

వారం రోజులుగా దొంగల ఆచూకీ వెతికిన పోలీసులు

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన కల్వకుర్తి ఎస్సై

**నాగర్ కర్నూల్, మన నేషనలిస్ట్:**

అంతర్ రాష్ట్ర దొంగల ఆచూకీ తెలుసుకొని అదుపులోకి తీసుకున్న ఎస్ఐ కురుమూర్తి సోమవారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ కల్వకుర్తి మండల పరిధిలోని తురకలపల్లి గుండూర్ గ్రామాలలో ఇటీవల నాలుగు ఎద్దులు దొంగిలించుకుని సంతలో అమ్ముతూ వచ్చిన పైసలతో జల్సా చేయడంతో పాటు కల్వకుర్తి పట్టణంలో అనుమాన స్పంద స్థితిలో తిరుగుతుండగా పోలీసులు చిరంజీవి, రామకృష్ణ గౌడ్ వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వివరాలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా ఉరుకుంద గ్రామం ఆత్మకూరు మండలం చెందున వారుగా గుర్తించారు. కేసు నమోదు చేసి రిమైండుకు తరలించినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. దొగ్గలను పట్టుకున్న కానిస్టేబుళ్లు అభినందించారు



# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన యువ నేత - ఆర్థిక సాయం అందజేత

### మానవత్వం చాటుకున్న యువ నేత ఆసర్ల రాజు యాదవ్

**నంగునూరు మన నేషనలిస్ట్:**

నంగునూరు మండల పరిధిలోనిదీ పాలమాకుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన చొప్పరి సాయిలు కుటుంబాన్ని యువ నేత రాజు యాదవ్ మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన ఇటీవల మృతి చెందిన కుటుంబానికి కూడా తన వంతు ఆర్థిక సాయం అందించడం జరిగింది. యువ నేత వెంటనే స్పందించి తన వంతు సహాయంగా నగదు అందజేశారు. ఈ సందర్భంగా యువ నేత మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉండటం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి.. ఆడబిడ్డలకు భరోసా

### 54 కుటుంబాలకు రూ.54.06 లక్షల సాయం

### చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**జనగామ జిల్లా, అక్టోబర్ 5 (మన నేషనలిస్ట్):**

ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 54 మంది లబ్ధిదారులకు రూ. 54.06లక్షల విలువైన చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు అందజేసి, వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఒక్కో లబ్ధిదారుడికి రూ. 1,00,116 చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. వివాహ సమయంలో పేద కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని కొంతమేర తగ్గించేందుకు ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందన్నారు.

**అర్హులందరికీ సంక్షేమ ఫలాలు**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి కుటుంబం పొందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆడపిల్లల వివాహం పేద కుటుంబాలకు ఆర్థికంగా భారంగా మారకుండా ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**కుటుంబాల్లో ఆనందం**

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వివాహ ఖర్చుల సమయంలో ప్రభుత్వ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తమ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# కాకా ఆశయాలే స్ఫూర్తిగా సేవా కార్యక్రమాలు -అనాథలు, దివ్యాంగులకు అన్నదానం





**సుల్తానాబాద్, అక్టోబర్-05 మన నేషనలిస్ట్**

మాజీ కేంద్రమంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ ముద్దుబిడ్డ స్వర్గీయ కాకా గడ్డం వెంకటస్వామి తొంభై ఏడవ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మానసిక పునరావాస వికలాంగుల కేంద్రం, దివ్యాంగుల పాఠశాలలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నీరటి శంకర్, ఆధ్వర్యం లో సోమవారం అన్నదాన కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని అనాథలు, దివ్యాం గులు, విద్యార్థులకు అభిమానులు స్వయంగా భోజనం వడ్డించి ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ, కాకావెంకటస్వామి జీవిత మంతా పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, దివ్యాంగులు, అనాథలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. రాజకీయ పదవులను ప్రజాసేవకు వేదికగా మార్చుకుని సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు అండగా నిలిచిన గొప్ప ప్రజా నాయకుడు కాకా వెంకటస్వామి అని కొనియాడారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం కాకా వెంకటస్వామి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను కేవలం జయంతి, వర్ధంతి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాల ద్వారా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కాకా అభిమానులుగా ఆయన స్ఫూర్తితో నిరుపేదలు, అనాథలు, దివ్యాంగులకు తమ వంతు సహాయం అందించడం ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. కాకా వెంకటస్వామి జయంతిని పురస్కరిం చుకుని అన్నదానం చేయడం ద్వారా ఆయన పట్ల తమకున్న అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకున్నామని పేర్కొన్నారు. సమాజంలో ఆపన్నులకు అండగా నిలవడం, అవసరమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని కోరారు. కాకా వెంకటస్వామి చూపిన సేవా మార్గంలో ముందుకు సాగుతూ భవిష్యత్‌లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కార్యదర్శి , ఆరేపల్లి రాహుల్, మాజీ సర్పంచ్ బొల్లం లక్ష్మణ్, కనుకుంట్ల శ్రీనివాస్, జొన్నల రవీందర్, దేవేందర్, దరాడే శ్యామ్, గడ్డం సతీష్, చొప్పరి రాజు కాకా అభిమానులు, మానసిక పునరావాస కేంద్రం నిర్వాహకులు, దివ్యాంగుల పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు..

# మళ్ళీ హైదరాబాద్ బాట పట్టిన ఆర్టీసీ బస్సు!

### రెండు నెలల కష్టాలకు తెర.. ఆర్టీసీ బస్సు పునరాగమనం

### ప్రజాప్రతినిధుల కృషితో రహదారి అడ్డంకుల తొలగింపు

### ఉదయం 5 గంటలకు మహబూబాబాద్ డిపో నుంచి బయలుదేరు ఆర్టీసీ బస్సు

### అధికారులకు ప్రజాప్రతినిధుల కృతజ్ఞతలు



**నెక్కొండ 05 అక్టోబర్ మన నేషనలిస్ట్**

రెండు నెలలుగా నిలిచిపోయిన మహబూబాబాద్, హైదరాబాద్ ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరించడంతో పరిసర గ్రామాల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గత రెండు నెలలుగా బస్సు సర్వీసు నిలిచిపోవడంతో హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, సాధారణ ప్రయాణికులు రవాణా కోసం అనేక అవస్థలు పడాల్సి వచ్చింది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పెద్దకోర్పోల్ మాజీ ఎంపీటీసీ భర్త, బిజెపి జిల్లా అధ్యక్షులు అంబాల రాంగోపాల్ స్పందించారు. కేసముద్రం, వెంకటగిరి, ఇంటికన్నె, నక్కలగుట్ట తండా, పెద్దకోర్పోల్, చిన్నకోర్పోల్, వెంకట తండా, కస్నా తండా, మడిపల్లి, గుండ్రపల్లి గ్రామాలకు చెందిన సర్పంచులు, ప్రజా ప్రతినిధులతో సంప్రదించి ప్రత్యేక చొరవ తీసుకుని ఆర్టీసీ ఆర్ఎం కళ్యాణి, ఆర్టీసీ డిఎం భవాని ప్రసాద్ కు రాత పూర్వకంగా పిర్యాదు చేశారు. అనంతరం ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి వెళ్లడంతో ఆయన కూడా ఈ సమస్య పరిష్కారానికి చొర చూపారు. దీంతో స్పందించిన ఆర్టీసీ అధికారులు అంబాల రాంగోపాల్ చొరవతో వివిధ గ్రామాల సర్పంచులు సహకారంతో బస్సు రాకపోకలకు ఇబ్బందిగా మారిన రహదారి పక్కన ఉన్న పొదలను తొలగించి, రహదారి పొడవునా ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టారు.

**ప్రజా రవాణాకు ప్రజా ప్రతినిధుల సహకారం**

రహదారి సౌకర్యాన్ని మెరుగుపరచడంతో ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరణకు మార్గం సుగమమైంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పునరుద్ధరించిన బస్సు సర్వీసును ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని ఆర్టీసీ సంస్థకు అండగా నిలవాలని ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

**ఉదయం 5 గంటలకే బయలుదేరనున్న బస్సు:**

లపునరుద్ధరించిన మహబూబాబాద్, హైదరాబాద్ బస్సు ప్రతి రోజూ ఉదయం 5 గంటలకు మహబూబాబాద్ ఆర్టీసీ డిపో నుంచి బయలుదేరుతుంది. దీంతో తెల్లవారు జామునే హైదరాబాద్ వెళ్లాల్సిన ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ఈ సందర్భంగా బస్సు సర్వీసును పునరుద్ధరించేందుకు సహకరించిన మహబూబాబాద్ ఆర్టీసీ డీఎం కల్యాణి, వరంగల్ ఆర్టీసీ ఆర్ఎం భవానీ ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి లకు ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "ప్రజల సౌకర్యం కోసం పునరుద్ధరించిన ఈ బస్సు సర్వీసును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఆర్టీసీ కి ఆదరణ పెంచి సంస్థను కాపాడేందుకు ప్రజలంతా సహకరించాలని అంబాల రాంగోపాల్ తో పాటు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు కోరారు.

# దళిత మహిళపై దాడి ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు చేయాలి

### -బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి: డి బి ఎస్ ఏ జిల్లా కార్యదర్శి జోగు శంకర్

**ఇబ్రహీంపట్నం, 05 అక్టోబర్ మన నేషనలిస్ట్**



రంగారెడ్డి జిల్లా, చింతపల్లి మండలంలో మహిళా సంఘాలకు సంబంధించిన లెక్కలు చూసే ఒక దళిత మహిళపై కొంతమంది వ్యక్తులు దాడికి పాల్పడ్డారంటూ వచ్చిన ఫిర్యాదు, ఆరోపణలపై డి బి ఎస్ ఏ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జోగు శంకర్ స్పందించారు. బాధితురాలి వాదన ప్రకారం తనపై దాడి జరిగిందని, ఈ ఘటనకు సంబంధించి కొంతమంది వ్యక్తులపై ఆమె ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోందని జోగు శంకర్ పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై పోలీసులు నిష్పక్షపాతంగా, సమగ్రంగా దర్యాప్తు చేసి వాస్తవాలను నిర్ధారించాలని ఆయన కోరారు. ఈ ఘటనకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు ప్రస్తుతం అందుబాటులో లేరని, వారిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నట్లయితే చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కోరారు. చింతపల్లి ఎస్సై రామ్మూర్తి ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, బాధితురాలి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి, వాస్తవాలు తేలిన అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జోగు శంకర్ విజ్ఞప్తి చేశారు. బాధితురాలికి ఎలాంటి భయాందోళనలు లేకుండా అవసరమైన రక్షణ కల్పించాలని, ఘటనకు సంబంధించిన సాక్ష్యాలు వాంగ్మూలాలను పూర్తిగా పరిశీలించాలని ఆయన కోరారు. "దళిత మహిళకు న్యాయం జరిగేలా పోలీసులు పారదర్శకంగా వ్యవహరించాలి. ఆరోపణలు నిజమని దర్యాప్తులో తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో దర్యాప్తు పూర్తయ్యే వరకు ఎవరి గురించి ముందస్తు నిర్ణయాలకు రాకుండా చట్టపరమైన ప్రక్రియను గౌరవించాలి" అని జోగు శంకర్ పేర్కొన్నారు.

# ఆత్మ రక్షణ క్రీడైన కరాటేలో శిక్షణ భవితకు రక్షణ

### ప్రిన్సిపాల్ పరుశురాములు

### కరాటే పోటీలో శ్రీకృష్ణ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి మణిరాజ్ ప్రతిభ

**నాగర్ కర్నూల్ మన నేషనలిస్ట్**



లింగాల: మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు విద్యతో పాటు కరాటే, యోగా వంటివి అవసరమని వాటిలో శిక్షణ తీసుకొని రాణించాలని,ఆత్మ రక్షణ క్రీడైన కరాటేలో శిక్షణ భవితకు రక్షణగా ఉంటుందని శ్రీకృష్ణ కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ పరుశు రాములు అన్నారు. సోమవారం శ్రీకృష్ణ కాన్సెప్ట్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ చెన్న శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ పరుశురాములు ఉపాధ్యాయ బృందం మాస్టర్ ముఖేష్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ అచ్చంపేట లో బ్రాంచ్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన డివిజన్ స్థాయి కరాటే పోటీల్లో విజేతగా నిలిచిన హెుదికారి మణిరాజ్ ను ఘనంగా సన్మానించారు. ఏ ఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ అనుబంధంగా మాస్టర్ ముఖేష్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 4న అచ్చంపేట లోజరిగిన ఎంకేఎల్ (మార్షల్ ఆర్ట్స్ కరాటే లీగ్) డివిజన్ స్థాయి కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్ డాన్-2 మాస్టర్, కోచ్ ముఖేష్ ద్వారాకరాటేలో శిక్షణ పొందుతూ మండల కేంద్రమైన లింగాల లోని శ్రీకృష్ణకాన్సెప్ట్ స్కూల్ లో 2వ తరగతి చదువుతున్న ఆరెళ్ల చిన్నారి హెుదికారి మణిరాజ్ కటాస్ ఆరెళ్ల విభాగంలో ప్రావీణ్యం కనబడుచుతూ మొదటి స్థానం సాధించి బంగారు పథకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పరుశురాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆత్మరక్షణకు దోహదపడే కరాటే పోటీల్లో తమపాఠశాల విద్యార్థి మెరుగైన రీతిలో రాణించడం అందరికి స్ఫూర్తి దయాకమనిఅన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు వారిలో దాగివున్న సృజనాత్మకతనువెలికి తీస్తూ ఆసక్తి ఉన్న క్రీడలు, సాంస్కృతిక రంగాలలో చేయూత అందిస్తున్నట్లు వెల్లడించారు. ఆత్మరక్షణ కోసం కరాటే, కిక్ బాక్సింగ్ లో మెలుకువలు నేర్చుకో వాల్లన్నారు. చిన్ననాటి నుండి కరాటే నేర్చుకుంటే సులభంగా వంట పడుతుందని అన్నారు. మారుమల గిరిజన ప్రాంతమైన లింగాలలోని ముకేష్ కరాటే అకాడమీలో ముఖేష్ మాస్టర్ ద్వారా శిక్షణపొందుతున్న విద్యార్థులు భవిష్యత్ లో ఎన్నో మెడల్స్ సాధించి ఉన్నత స్థాయికిచేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చెన్నశ్రీనివాసులు, ప్రిన్సిపాల్ పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యవస్థను కాపాడాలి!

## –సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న–ఓటర్ల జాబితాలో అక్రమాలపై సీపీఎం నిరసన
## –సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై అభ్యంతరాలు.. బాధ్యతల నుంచి తప్పించాలని డిమాండ్

**పాలకుర్తి, అక్టోబర్ 5 (మన నేషనలిస్ట్):** ఓటు హక్కు పరిరక్షణ, ఎన్నికల జాబితాల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న ఆధ్వర్యంలో సీపీఎం నాయకులు సోమవారం పాలకుర్తిలో ఆందోళన చేపట్టారు. ఓటర్ల జాబితా నుంచి అక్రమంగా తొలగించారని ఆరోపిస్తున్న పేర్లను వెంటనే పునరుద్ధరించాలని, ఎన్నికల వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభావితం చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను బాధ్యతల నుంచి తప్పించాలని కోరుతూ సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

### ఓటు హక్కుపై రాజీ వద్దు

నిరసన సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, ఓటర్ల జాబితా తయారీ నుంచి ఎన్నికల ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశలోనూ పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఓటర్ల జాబితాల్లో పేర్ల తొలగింపు, చేర్పుల విషయంలో స్పష్టమైన నిబంధనలు, బాధితులకు సమర్థవంతమైన ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ ఉండాలని కోరారు. ఓటర్ల హక్కులకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి అనుమానాలకు తావులేని విధంగా ఎన్నికల కమిషన్ వ్యవహరించాలని, అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకతపై ప్రజల్లో సందేహాలు తలెత్తితే అది ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### సీఈసీపై అభ్యంతరాలు

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ వ్యవహారశైలిపై వస్తున్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని సీపీఎం నాయకులు కోరారు. ఆయనను బాధ్యతల నుంచి తప్పించి ఎన్నికల కమిషన్‌పై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా నిష్పక్షపాత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కీలక రాజ్యాంగ సంస్థల పనితీరుపై రాజకీయ ప్రభావం ఉందనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడితే అది ప్రజాస్వామ్య వ్యవస్థలకు మంచిది కాదని వారు పేర్కొన్నారు. రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను కాపాడటంలో పాలకులు, ప్రతిపక్షాలు, రాజకీయ పార్టీలు, ప్రజలు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.



### ప్రజా ఉద్యమానికి సిద్ధం

ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడటం, ఓటు హక్కును పరిరక్షించడం, ఎన్నికల జాబితాల్లో పారదర్శకత సాధించడం కోసం ప్రజలను చైతన్య పరుస్తామని సీపీఎం నాయకులు తెలిపారు. అవసరమైతే మరింత విస్తృత స్థాయిలో ప్రజా ఉద్యమాన్ని చేపడతామని ప్రకటించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదేనని, ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి పౌరుడు పరిశీలించుకోవాలని, ఏదైనా అభ్యంతరం ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వారు సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంచేలా ఎన్నికల యంత్రాంగం పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.

### భారీగా పాల్గొన్న నాయకులు

ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, కౌడగాని మల్లేష్, పనికిరా భాస్కర్, నాయిని శ్రీను, తాటికాయల జానీ, జక్కుల శోభన్‌బాబు, వేల్పుల కొమురయ్య, కాకర్ల పద్మ, తోటరాజు, చిట్యాల సంధ్యారాణి, కోంరమ్మ, బాణాల బాలమ్మ, సోమక్క, పెద్దాపురం, భాష బోయిన కుమార్, ఏ. రాజు, బరిగాల పోతన, చెలుకపల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పహాడ్ సబ్ స్టేషన్ ముందు భారీ గా బి ఆర్ ఎస్ ధర్నా

## కరెంటు కోతలపై రైతన్న కన్నెర్ర.. సబ్‌స్టేషన్ ముట్టడి!

## 12 గంటల నాణ్యమైన కరెంటు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం

**పెన్‌పహాడ్ అక్టోబర్ 5 మన నేషనలిస్ట్:** ప్రస్తుత వానాకాలం సీజన్‌లో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన వరి పంటలను కాపాడుకునేందుకు రైతులకు కనీసం 12 గంటల పాటు నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ పెన్‌పహాడ్ ప్రధాన చౌరస్తా (ఎక్స్ రోడ్) వద్ద ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున ముట్టడించారు. సబ్‌స్టేషన్ ఎదుట ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారామరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. పంటలు చేతికొచ్చే కీలక సమయంలో అప్రకటిత విద్యుత్ కోతలు, నిరంతర అంతరాయాల వల్ల పొలాలకు సాగునీరు అందక వరి పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు హెచ్చుతగ్గుల వల్ల మోటార్లు కాలిపోయి రైతులు మరింత ఆర్థిక భారంలో కూరుకుపోతున్నారన్నారు. రైతులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే పెన్‌పహాడ్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలను రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు నాతాల జానకి రామ్ రెడ్డి, తూముల ఇంద్రసేనారావు, మిర్యాల వెంకటేశ్వర్లు, దంతాల వెంకన్న, పొదిలి నాగార్జున, ఊరుకొండ రాధాకృష్ణ, బొలక బొబ్బయ్య, రవీందర్, లక్ష్మణ్, సుధాకర్, గోపి, అంజి నాయక్, రాణపంగ సైదులు, షేక్ షరీఫ్, వినోద్, నాగరాజు, పరంధాములు, సతీష్, నగేష్, నెమ్మాది కృష్ణ, శ్రీనివాసరెడ్డి, నర్సింగ్ నాయక్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో మహిళా రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

## -బీజేపీ జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్, మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు

**కృష్ణ మన నేషనలిస్ట్ న్యూస్**

అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్,మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలన్ని కోరారు.
ముఖ్యంగా

### మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్

పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. డిగ్రీ పూర్తిచేసిన యువత, మేధావులు, తెలంగాణ ఉద్యమకారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు కేవలం హక్కు మాత్రమే కాదని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు, ఆకాంక్షలు, అభిప్రాయాలను శాసనమండలిలో ప్రతిబింబించే ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం ఓటు ద్వారా లభిస్తుందని తెలిపారు. ఓటరు నమోదుకు అవసరమైన ఫారం--18, డిగ్రీ లేదా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్, డిగ్రీ మార్కుల మెమో, ఓటర్ ఐడీ , ఆధార్ కార్డు ,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో ,ఇతర గుర్తింపు పత్రాలతో అర్హత కల్గిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్, మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు.





# వన్యప్రాణుల సహజీవనంపై విద్యార్థులకు అవగాహన

## వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా చిత్రలేఖనం, నినాదాలు, వ్యాసరచన పోటీలు

**నర్సంపేట అక్టోబర్ 05,మన నేషనలిస్ట్.**

వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం నర్సంపేట అటవీశాఖ ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ పర్యాటకం, మానవ--వన్యప్రాణుల సహజీవనంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.నర్సంపేట అటవీశాఖ పరిధిలోని మెదపల్లి, బుదరావుపేట, అశోక్‌నగర్, దబ్బిరిపేట, పరిషత్ తండా, ఇటుకాలపల్లి సెక్షన్ల పరిధిలోని పాఠశాలలను అటవీశాఖ సిబ్బంది సందర్శించి విద్యార్థులకు వన్యప్రాణుల ప్రాధాన్యాన్ని వివరించారు. అడవులు, వన్యప్రాణులు పర్యావరణ సమతుల్యతకు ఎంతో కీలకమని, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అవగాహన కల్పించారు. అడవుల విస్తీర్ణం తగ్గడం, వన్యప్రాణుల ఆవాసాలకు అంతరాయం కలగడం వంటి కారణాలతో మానవ--వన్యప్రాణుల మధ్య ఎదురయ్యే సమస్యలను విద్యార్థులకు వివరించారు. వన్యప్రాణులను కాపాడటంతో పాటు వాటి ఆవాసాలను పరిరక్షించడం ద్వారా మానవులు, వన్యప్రాణుల మధ్య సుహృద్భావ సహజీవనం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే పర్యావరణ పర్యాటకం ద్వారా ప్రకృతి, అటవీ సంపద, వన్యప్రాణులపై ప్రజల్లో అవగాహన పెంపొందించవచ్చని వివరించారు.

### పోటీల్లో విద్యార్థుల ఉత్సాహం

అనంతరం చిత్రలేఖనం, నినాదాల రచన, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 'మానవ--వన్యప్రాణుల సహజీవనం', 'వన్యప్రాణుల సంరక్షణ', 'అడవుల పరిరక్షణ', 'పర్యావరణ పరిరక్షణ' తదితర అంశాలపై విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వన్యప్రాణుల సంరక్షణపై తమ అభిప్రాయాలను చిత్రాలు, నినాదాలు, వ్యాసాల రూపంలో వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ప్రకృతి, అటవీ సంపద, వన్యప్రాణుల పట్ల బాధ్యతాయుతమైన భావన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అటవీశాఖ సిబ్బంది పేర్కొన్నారు. కార్యక్రమాల్లో నర్సంపేట అటవీశాఖ పరిధిలోని సంబంధిత సెక్షన్ అధికారులు, అటవీ సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎన్‌హెచ్‌ఎం పోస్టులకు నోటిఫికేషన్

## దళారులను నమ్మి మోసపోవద్దు

## డబ్బులు డిమాండ్ చేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలి: డీఎంహెచ్ఓ డా. బి. రాజా రెడ్డి

**వరంగల్ జిల్లా అక్టోబరు05,మన నేషనలిస్ట్.**



జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలోని వివిధ పోస్టులను కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి తెలిపారు. కమిషనర్ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ హైదరాబాద్ వారి సర్క్యులర్ మేరకు, వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆమోదంతో ఈ నోటిఫికేషన్ జారీ చేసినట్లు పేర్కొన్నారు.అర్హత కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనల ప్రకారం ఈ నెల 9వ తేదీ సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నియామక ప్రక్రియను మెరిట్, రోస్టర్, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, విధానాల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

### దళారులను నమ్మొద్దు

ఉద్యోగాల నియామకాల విషయంలో వదంతులు, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని డీఎంహెచ్ఓ సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే దళారులను ఆశ్రయించి ఎవరూ డబ్బులు చెల్లించి మోసపోవద్దన్నారు. ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు డిమాండ్ చేసినా, తప్పుడు నియామక ఉత్తర్వులు చూపించినా సంబంధిత ఆధారాలతో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నియామకాలు డీఎంఈ పరిధిలోనే

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుంచి ఎటువంటి నియామక నోటిఫికేషన్ జారీ కాలేదని డా. రాజా రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యాలయం ద్వారా ఎవరికీ నియామక ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించిన నియామకాలు వైద్య విద్య సంచాలకుల (డీఎంఈ) పరిధిలో జరుగుతాయని తెలిపారు. ఈ అంశానికి సంబంధించి తమ కార్యాలయంలో ఎటువంటి ఫిర్యాదు నమోదు కాలేదని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు అధికారికంగా వెలువడే నోటిఫికేషన్లను మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని, అనధికార వ్యక్తులు, దళారుల మాటలు నమ్మి డబ్బులు చెల్లించి మోసపోవద్దని డీఎంహెచ్ఓ డా. బి. రాజా రెడ్డి సూచించారు.

# జిల్లా గ్రంధాలయం చైర్మన్ అనిల్ కుమార్ తండ్రి పార్తివదేహానికి ఆత్రం సుగుణక్క నివాళులు.

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 5 అక్టోబర్ (మన నేషనలిస్ట్)**



ఆసిఫాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ తండ్రి, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి భర్త ఆకస్మిక మృతి పట్ల కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లిన ఆత్రం సుగుణక్క కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ విషాద సమయంలో అనిల్ కుమార్,భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆత్రం సుగుణక్క ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,డీసీసీ కార్యవర్గ సభ్యులు,పలు మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రియాన్ శ్రీహన్ బాధిత కుటుంబానీ కి ఆర్థిక సహాయం అందించిన మహబూబ్ రెడ్డి.

**తొర్రూర్ అక్టోబర్ 05**

తొర్రూర్ మండలం ఫతేపురం గ్రామానికి చెందిన గూడెల్లి రియాన్ శ్రీహస్ ఇటీవల మృతి చందగా తొర్రుర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి జక్కన్న మహబూబ్ రెడ్డి మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి బాధితుని కుటుంబానికి ఆర్థిక సహాయం 3000 వేల నగదు మరియు 25 కేజీల,బియ్యాన్ని,అందించారు. అనంతరం మహబూబ్ రెడ్డి మాట్లాడుతూ బాధితులకుతన వంతు సహాయంగా వారికి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ల సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పత్తేపురం గ్రామ సర్పంచ్ ఇట్టే మాధవరెడ్డి ఉపసర్పంచ్ కొండ సతీష్ వెన్నం సోమిరెడ్డి వార్డు సభ్యులు పల్లె రవి,ఎడ్ల. పద్మ, వెంకన్న, యాకన్న, రూపవతి, యుగంధర్, యర్రం రాజు యాదవ్, దామోదర్, చరణ్, యాకన్న, గూడెం వెంకన్న, శివరాత్రి.అనిల్,,బోధపల్లి .అన్వేష్, పాతూరి. సందీప్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# రెవిన్యూ శాఖకు 5 దరఖాస్తులు

**కృష్ణ మన నేషనలిస్ట్ న్యూస్**

మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖకు సంబంధించి 5 వినతి పత్రాలు (దరఖాస్తులు) వచ్చినట్లు నోడల్ అధికారి కిషోర్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజావాణి కార్యక్రమానికి నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజల నుంచి స్వీకరించిన ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంఈఓ నిజాముద్దీన్ , ఏఓ సుదర్శన్ గౌడ్,ఏఈ ఆర్డబ్లూఎస్ సులోచన, అంగన్వాడి సూపర్వైజర్ అమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.




# కాక గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

**వెల్గటూర్ అక్టోబర్ 05 (మన నేషనలిస్ట్)**

కాక గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి అన్నారు.పేదల పక్షపాతి గడ్డం వెంకటస్వామి (కాక) , 97వ జయంతి వేడుకలను సోమవారం వెల్గటూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మండల నాయకులందరూ హాజరయ్యారు.ముందుగా కాక చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాజీ ఎంపిపీ ఎండీ.రజియా బషీర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి ప్రజా జీవితంలో కొనసాగుతూ రెండుసార్లు శాసన సభ్యులుగా,ఒకసారి రాష్ట్ర కార్మిక ,పౌర సరఫరాల శాఖ మంత్రిగా,ఏడుసార్లు పార్లమెంట్ సభ్యులుగా విశేష సేవలందించారని అన్నారు.ఇందిరాగాంధీ ప్రభుత్వంలో సప్లై, పునరావాస శాఖ డిప్యూటీ మంత్రిగా, పీవీ నరసింహారావు ప్రభుత్వంలో జౌళి గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రిగా, అనంతరం టెక్స్టైల్స్, కార్మిక శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు.సింగరేణి బొగ్గు గని కార్మికుల హక్కుల కోసం,కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడారు.లక్షలాది కార్మిక కుటుంబాలకు అండగా నిలిచారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి గుండాటి సందీప్ రెడ్డి,బిసి సెల్ మండల అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కోటిలింగాల టెంపుల్ డైరెక్టర్లు గుమ్ముల వెంకటేష్,బుద్దె రవి, రాపాక రాయకోటి,ఎఎంసి డైరెక్టర్ జూపాక ప్రవీణ్, దావుల శశి,రామిల్ల లక్ష్మణ్,మాజీ సర్పంచ్ బొప్పు తిరుపతి ,గోపతి నరేష్,గుమ్ముల అజయ్ , వెలగందుల సంతోష్, బరుపటి జనార్ధన్,మన్నే జితేందర్ , పాకాల నరేష్ , రత్నాకర్,బరుపటి మహేష్ , కొత్త రవి , నలమల్ల సురేష్ , కంటెం ప్రవీణ్ ,కంటెం మధు, కంటెం రాజు ,అల్లం సంతోష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# రజక సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**శంకరపట్నం , అక్టోబర్ 5 ( మన నేషనలిస్ట్ )**

శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామ రజక సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక రజక సంఘం కార్యాలయంలో సంఘ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధి, సభ్యుల సమస్యలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.సంఘ అధ్యక్షుడిగా నిజానపు శివకృష్ణ, ఉపాధ్యక్షుడిగా రాచర్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా పావురాల శ్రీనివాస్, కోశాధికారిగా పావురాల రమేష్, కార్యవర్గ సభ్యుడిగా కల్లేపల్లి వెంకటేష్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. సంఘ సభ్యుల సంక్షేమం, ఐక్యత కోసం కృషి చేస్తామని తెలిపారు. రజక సంఘం అభివృద్ధికి సభ్యులందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. సంఘ సభ్యుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.




# ఆతిథ్యానికి చిరునామా ది రామప్ప..

**-మెట్రో పాలిటన్ నగరాలకు తీసిపోని ఫుడ్ ప్లాజా మన ఖమ్మంలో ది రామప్ప..**

**-అందరికీ అందుబాటులో సరికొత్త రుచి కి కేరాఫ్ ది రామప్ప అథెంటిక్ మల్టీ క్యూజన్ ఫ్యామిలీ రెస్టారెంట్..**

**-భోజన ప్రియులకు మంచి భోజనం అందించి వారి మన్ననలు పొందండి..**

**- నూతన ది రామప్ప అథెంటిక్ మల్టీ క్యూజన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిశుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..**

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబరు 5**

మన ఖమ్మం జిల్లా వ్యాపార వాణిజ్య, హోటల్ రంగాలలో మెట్రో పాలిటన్ నగరాలకు ఏమాత్రం తీసిపోకుండా ముందుకు వెళుతుందని, ఆహార పదార్థాల అంశంలో నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించి వారి మన్ననలు పొందాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని మమతా రోడ్డు లకారం ట్యాంక్ బండ్ ఎదురుగా గల నూతన ది రామప్ప అథెంటిక్ మల్టీ క్యూజన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం, నూతన రెస్టారెంట్ భవన సముదాయాన్ని పర్యవేక్షించి రెస్టారెంట్ అధినేతలు మామునూరి సత్యవతి, యలమందల లక్ష్మి లోహిత లను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో మంచి అల్పాహార కేంద్రం లేదని... ఇపుడు రామప్పతో లోటు తీరిందని, అదేవిధంగా బిర్యానీ ప్రియులకు అన్ని రకాల బిర్యానీలను ఇతర రాష్ట్రాలకు చెందిన పంటకాలను ఖమ్మం నగరం లో అందించే అద్భుతమైన వంటల కేంద్రం మన రామప్ప కేఫ్ రెస్టారెంట్ గా అభివృద్ధి చెందాలని ఉద్ఘాటించారు.. ఖమ్మం జిల్లా అంటేనే అభివృద్ధికి మారుపేరని ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమాన్ని ముందుకు తీసుకెళుతున్న ఉద్యమ కళాకారుల కేంద్రమైన ఖమ్మం గడ్డకు మంచి ఆహార సదుపాయ రుచికరమైన భోజనాలను అందించే అద్భుతమైన కేంద్రం మన రామప్ప



కేఫ్ అని.. ఆ దిశగా భోజన ప్రియులకు నాణ్యమైన వంటకాలను అందించి వారి మన్ననలు పొందాలని మంత్రి ఆకాంక్షించారు. మన ఖమ్మం నగరంలో మెట్రో పాలిటన్ నగరాలకు తీసిపోని ఫుడ్ ప్లాజా ఉంది అంటే అది మన ఖమ్మం ది రామప్ప కేఫ్ అథెంటిక్ మల్టీ క్యూజన్ ఫ్యామిలీ రెస్టారెంట్ అని చెప్పక తప్పదన్నారు.. అనంతరం రెస్టారెంట్ అధినేతలు మామునూరి సత్యవతి, యలమందల లక్ష్మి లోహిత లు మాట్లాడుతూ.. తమ రామప్ప రెస్టారెంట్లో సరికొత్త రుచులతో ఖమ్మం నగరంలో ఎక్కడ లభించని రుచికరమైన వంటకాలను తాము అందించడం తమ పూర్వజన్మ సుకృతమని అన్నారు. వినియోగదారుల భోజన ప్రియుల ఆదరాభిమానాలు చూరగొనే విధంగా తమ రెస్టారెంట్లో అల్పాహారం, మీల్స్... అన్ని రకాల బిర్యానీలను భోజన ప్రియులకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఖమ్మం అంటేనే ఉద్యమాల గడ్డ... కళాకారుల గుమ్మం... ఇప్పుడు నూతన ఆహార రుచులకు కూడా వేదిక అని వారన్నారు. ఆహార ప్రియుల అభిరుచులకు అనుగుణంగా శుచి, రుచి, నాణ్యత, ఆతిథ్యానికి పెద్దపీట వేస్తూ... ఖమ్మం నగరంలోని మమత హాస్పిటల్ రోడ్, లకారం ట్యాంక్‌బండ్ సమీపంలో “ది రామప్ప కేఫ్ -- అథెంటిక్ మల్టీ క్యూజిన్ ఫ్యామిలీ రెస్టారెంట్” సరికొత్త భోజన అనుభూతిని అందించేందుకు మేము ముందుకు వచ్చామన్నారు.. భారతీయ, చైనీస్ తదితర విభిన్న రుచులతో కూడిన మల్టీ క్యూజిన్ వంటకాల సమాహారాన్ని ఖమ్మం ఆహార ప్రియులకు ది రామప్ప కేఫ్ పరిచయం చేస్తుందన్నారు. “ఖమ్మం ప్రజలకు మంచి రుచి, నాణ్యతతో పాటు ఒక ప్రత్యేకమైన డైనింగ్ అనుభూతిని అందించాలన్నదే మా లక్ష్యం అని, మన తెలుగు రుచులకు తగిన ప్రాధాన్యతనిస్తూ మెనూను రూపొందించాం” అని తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారాన్ని ఆస్వాదించేలా రామప్ప కేఫ్‌ను ఉంటుందన్నారు.. రుచి మాత్రమే కాదు... పరిశుభ్రత, నాణ్యత, మంచి సర్వీస్, మర్యాద పూర్వకమైన ఆతిథ్యం తమ ప్రధాన ప్రాధాన్యతలని నిర్వాహకులు తెలిపారు.

మీ ఉదయం టి, టిఫిన్ నుంచి...మీ మధ్యాహ్న భోజనం వరకు...మీ సాయంత్రం స్నాక్స్ నుంచి...మీ కుటుంబంతో కలిసి ఆస్వాదించే ప్రత్యేకమైన డిన్నర్ వరకు...ప్రతి సందర్భానికీ... ప్రతి రుచికీ...మన ఖమ్మంలో ఒక కొత్త చిరునామా ది రామప్ప కేఫ్ అన్నారు.అనంతరం రెస్టారెంట్ అధినేతలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు జ్ఞాపికను బహూకరించి శాలువాతో ఘనంగా సత్కరించారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,

సుడా చైర్మెన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా, ఏఎంసీ చైర్మన్ హనుమంతరావు, ప్రముఖ డాక్టర్స్ డా. బోడేపూడి అజయ్ కుమార్, డా. యలమంచిలి రవీంద్ర నాథ్, హార్వెస్ట్ స్కూల్స్ అధినేత రవిమారుతి, మామునూరి యాదగిరి,యలమందల ప్రభాకర్, మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ కార్పొరేటర్లు, కమర్తపు మురళి, జిల్లా ఆర్.టి. ఎ. మెంబర్ గజ్జెల్లి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చోటేబాబా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి, ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సిటీ సెంట్రల్ మాజీ లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అష్రఫ్, ఖమ్మం పౌర సమితి చైర్మన్, మహాత్మా గాంధీ ఫౌండేషన్ చైర్మన్ పులిపాటి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వాలబోయిన వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్, ఐ ఎం ఏ అధ్యక్షురాలు డాక్టర్ రెహానా బేగం, ఖమ్మం అడిషనల్ డిసిపి రామానుజం, షీ టీం ఇన్స్పెక్టర్ శివనాథుల శ్రీనివాస్, టి డబ్ల్యూ జెఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, యూనియన్ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు సంతోష్ చక్రవర్తి, సీనియర్ జర్నలిస్ట్ షేక్ జానిపాషా, స్పోర్ట్ మతీన్, విద్యుత్ శాఖ అధికారులు ప్రముఖ వ్యాపార వేత్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజకీయాలను దిగజారుస్తున్న బజారు భాష

**-సమస్యల మళ్లింపుకే ఆస్తుల ఆరోపణలు**

**-ప్రజల పాత్ర లేని దిశగా ప్రజాస్వామ్యం**

**-ఐక్య కార్యాచరణ తర్వాతే ఐక్యత**

**-అధికారం ఉన్నప్పుడు భూములు పంచేందుకు జంకేందుకు...?**

**-ఐజెయు మీట్ ద ప్రెస్లోలో సిపిఎం నేత తమ్మినేని**

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబరు 5**

ఖమ్మం: రాష్ట్రంలో అధికార, విపక్ష నేతలు వాడుతున్న బజారు భాష రాష్ట్ర రాజకీయాలను దిగజారుస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం తెలిపారు. గౌరవనీయ భాష ప్రయోగించకుండా నీచ పదజాలం రాజకీయాల్లో సరైంది కాదని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించుకే భూ కబ్జాలు, ఆక్రమణల వ్యవహారాన్ని తెరపైకి తెస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం టియుడబ్ల్యూజె (ఐజేయు) ఆధ్వర్యంలో తమ్మినేనితో మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ సమన్వయ కర్తగా వ్యవహరించగా టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని మాట్లాడుతూ నేతల భాష ఆక్షేపణీయమని ఈ భాష సరైంది కాదన్నారు. విమర్శించడానికి ఈ పద్ధతి తగదని ఆయన కాంగ్రెస్, బిఆర్ఎస్లకు సూచించారు. రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య భూ ఆక్రమణలు, అక్రమ సంపాదనలకు సంబంధించి పరస్పర విమర్శల పర్వం సాగుతుందని కేవలం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికే పథకం ప్రకారం రెండు పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. పాపాలు చేయడంలో రెండు పార్టీలు సమానమేనని రేవంత్రెడ్డి కుటుంబ సభ్యుల భూ వ్యవహారాలకు సంబంధించి బిఆర్ఎస్ కేవలం ఆరోపణలకే పరిమితం అవుతుండగా అధికారం చేతిలో ఉన్న కాంగ్రెస్ కూడా కేవలం ఆరోపణలు మాత్రమే చేస్తుందని ఈ వ్యవహారం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. కాంగ్రెస్ భూ ఆక్రమణలపై బిఆర్ఎస్ కార్యాచరణ చేపట్టదని బిఆర్ఎస్ భూ ఆక్రమణలపై అధికార పార్టీ చర్యలకు పూనుకోదని ఈ విషయం ప్రజలకు కూడా తెలుసునన్నారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు భూములు పంచేందుకు జంకేందుకని తమ్మినేని ప్రశ్నించారు. హామీలు అమలు పరచలేని కాంగ్రెస్ వల్ల కార్యాచరణ లేని బిఆర్ఎస్ వల్ల ఈ రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే భారతదేశంలో ప్రజల పాత్ర క్రమేపి తగ్గిపోతుందన్నారు. ఒకప్పుడు రిగ్గింగులు, ఓట్ల




కొనుగోలు, ఇప్పుడు గెలిచిన అభ్యర్థులను కొనుగోలు చేయడం ఏకంగా ఓటింగ్ మిషన్ల ద్వారా ఓట్లను సానుకూలంగా వేయించుకునే పద్ధతికి తెరలేపారన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా తీసుకు వచ్చే ప్రయత్నంలో బిజెపి 2024లోనే సఫలీకృతమైనట్లు అనేక సర్వేలు చెబుతున్నాయన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం పాలన సాగడం లేదని ప్రజల విమర్శకు కనీసం సమాధానం చెప్పే స్థితిలో కేంద్ర ప్రభుత్వం లేదన్నారు. ఎవరైనా విమర్శిస్తే దేశ ద్రోహులుగా ముద్రిస్తున్నారని తమ్మినేని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఎంపికే తప్పని పద్ధతి ప్రకారం జరగని ఎన్నికల కమిషన్ ఎంపికతో అధికారానికి ఎన్నికల కమిషనర్ దాసోహం అన్నారని ఆయన తప్పనిసరిగా రాజీనామా చేయాల్సిందేనని తమ్మినేని స్పష్టం చేశారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు పెత్తనం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆ క్రమంలోనే దిమాగినక్సల్స్ పదాన్ని తెరపైకి తెచ్చారన్నారు. నక్సల్స్ పేరుతో అడవుల్లోని సాయుధులను హతమార్చినట్లు ఆలోచించగలిగి సమాజం కోసం పనిచేసే వారిని దిమాగి నక్సల్స్ పేరుతో హతమారుస్తారా అని తమ్మినేని ప్రశ్నించారు. బిజెపి గ్రాఫ్ పడిపోతుందని 2014లో సంక్షేమం, ఆర్థిక ప్రణాళికతో ముందుకు వచ్చిన బిజెపి 2024 నాటికి మతాన్ని ఎజెండాగా చేసిందని బిజెపి కేవలం టిడిపి, ఇతర మిత్ర పక్షాల మద్దతుతోనే అధికారంలోకి రాగలిగిందన్నారు. అమెరికాకు మోడీ దాసోహం అంటుండగా అమెరికాలో తీవ్ర ఆర్థిక సంక్షోభం నెలకొందని అక్కడి ప్రజలు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారని తమ్మినేని తెలిపారు. భారతదేశంలో అవినీతి వ్యవస్థీకృతమవుతుందని ఆయన తెలిపారు. వ్యవస్థీకృతమైన అవినీతి పేద, సామాన్య ప్రజలకు తీవ్ర నష్టాన్ని, కష్టాలను తెచ్చిపెడుతుందన్నారు. జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పక్కదారి పట్టించేందుకే విపక్షంపై ఆరోపణలు చేసి రాద్ధాంతం చేస్తుందని చివరకు ఏమి తేల్చలేని స్థితికి దిగజారుతుందన్నారు. ఏ ఒక్క హామీని నెరవేర్చే స్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. బిఆర్ఎస్ కూడా ప్రకటనలకే పరిమితం అవుతుంది తప్ప కార్యాచరణ ప్రకటించడం లేదన్నారు. రాష్ట్రంలో మూడో ఫ్రంట్కు అవకాశం లేదని తమ్మినేని తెలిపారు. కమ్యూనిస్టుల సమీకరణ శక్తి తగ్గుతుందన్న ప్రశ్నకు తమ్మినేని సమాధానం ఇస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవహారాల్లో వచ్చిన మార్పులు కొంత కారణమని కానీ ప్రజల సమస్యలపై నిరంతర ఆందోళనలు చేస్తూనే ఉన్నామన్నారు. ఎన్నికల ఫలితాలపై తమ్మినేని మాట్లాడుతూ బలమైన ఎజెండాతో ఎన్నికల్లోకి వెళ్తున్న బూర్జువా పార్టీల ఆర్థిక, వ్యవహారాలు ఎన్నికల సంఘం వ్యవహార శైలితో ఆశించిన ఫలితాలను రాబట్టలేకపోతున్నామన్నారు. కాంగ్రెస్తో 2024లో పొత్తు చెడిపోవడానికి పాలేరు కారణం కాదని తమ్మినేని స్పష్టం చేశారు. రెండు పార్టీల మధ్య సరైన అవగాహన లేదని కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా వ్యవహరించిందన్నారు. ప్రజలను కదిలించడం ద్వారా ప్రజా ఉద్యమ నిర్మాణానికి సిపిఎం ప్రాధాన్యతనిస్తుందన్నారు. వామపక్షాల ఐక్యత గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఐక్య కార్యాచరణ లేకుండా ఐక్యత సాధ్యం కాదని సిపిఐ, సిపిఎంల మధ్య పార్టీ కార్యక్రమంలోనే తేడా ఉందని దాని సరిచేసుకుంటేనే ఐక్యత సాధ్యమవుతుందన్నారు. విలీనానికి సిపిఎం వ్యతిరేకం కాదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార కాంక్షతో వ్యవహరిస్తుందని ఇండియా కూటమిలో ఉన్న పార్టీలను సైతం ఓడించేందుకు ప్రయత్నిస్తుందని అదే విషయం కేరళలో స్పష్టమైందన్నారు. జన్జ ఉద్యమం అంతకు ముందు రైతు ఉద్యమం ఈ దేశంలో ఇటీవల కాలంలో అపూర్వ విజయాలు సాధించాయని రైతు ఉద్యమం నల్ల చట్టాలను రద్దు చేయించగలిగితే జనీ ధర్మేంద్ర ప్రధాన న్ను రాజీనామా చేయించిందని ఇప్పుడు ఎన్నికల కమిషనర్ కూడా రాజీనామా చేయాలని లేని పక్షంలో జన్బీతో పాటు వామపక్షాలు, కలిసి వచ్చే శక్తులను కలుపుకుని ఉద్యమిస్తాయన్నారు. జనీ డిమాండ్లు కమ్యూనిస్టుల డిమాండ్లనని ఆయన తెలిపారు. సిపిఎం నాయకుని హత్యకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి నియోజక వర్గంలో జరిగినప్పుడు ఎవరు హత్య చేశారో తేల్చాల్సిన బాధ్యత ఆయనకే ఉందని హంతకులను అరెస్టు చేయండి అంటూ ఇప్పటికే సిపిఎం పలు ఆందోళనలు చేపట్టిందని ఒక ప్రశ్నకు సమాధానంగా తమ్మినేని తెలిపారు. ఒకరిద్దరు వ్యక్తుల వ్యక్తిగత వ్యవహారశైలి కారణంగానే ఏదులాపురం మున్సిపాలిటీలో ఒక స్థానం ఏకగ్రీవమైందని అది పార్టీ నిర్ణయం కాదన్నారు. ఖమ్మం జర్నలిస్టులు తమ్మినేనిని శాలువతో సత్కరించారు.

# రెవెన్యూ, గృహ నిర్మాణ అంశాలపై మంత్రుల సమీక్ష

## భూ సమస్యల పరిష్కారం.. ఇళ్ల నిర్మాణం వేగవంతంపై సమీక్ష






**మన నేషనలిస్ట్ జిల్లా ప్రతినిధి నిర్మల్**

జిల్లాలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం నిర్మల్ కలెక్టరేట్‌లో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల పరిధిలో కొనసాగుతున్న కార్యక్రమాలు, సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రులు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రెవెన్యూ శాఖకు సంబంధించి భూ సమస్యలు, భూ పరిపాలన, రికార్డుల నిర్వహణ, భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారం, రిజిస్ట్రేషన్లు, స్టాంపులు తదితర అంశాలపై సమీక్షించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణ పురోగతి, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను వేగవంతం చేయడం తదితర అంశాలపై మంత్రులు సమీక్షించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజ నాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచే యాలని సూచించారు. నిర్మాణాలు నిర్ణీత గడువు లోగా పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిం చాలని ఆదేశించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల పనితీరుపై మంత్రులు సమీక్షించారు. జిల్లాల వారీగా చేపడుతున్న కార్యక్రమాలు, పురోగతిని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని, శాఖల మధ్య సమన్వయంతో పనులను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్‌కుమార్, రెవెన్యూ శాఖ (రిజిస్ట్రేషన్లు, స్టాంపులు) ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత, ఎమ్మెల్సీ దండే విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి,ఐటీడీఏ పీవో మంద మకరందు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రెవెన్యూ, గృహ నిర్మాణ, అటవీ శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రావణ వధకు ప్రజాధనం దుర్వినియోగం చేయెుద్దు: పచ్చిమట్ల రవీందర్ గౌడ్

**హుస్నాబాద్, మన నేషనలిస్ట్**

రావణ వధ కార్యక్రమానికి ప్రజాధనాన్ని వినియోగించడాన్ని పునరాలోచించాలని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు. గతంలో హుస్నాబాద్ మున్సిపాలిటీ నుంచి రూ.3 లక్షల నిధులతో రావణ వధ కార్యక్రమం నిర్వహించారని, ప్రజల నుంచి ఇంటి, నల్ల బిల్లులు వసూలు చేస్తూ మరోవైపు ఇలాంటి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం సమంజసం కాదన్నారు.కోతులు, పందులు, కుక్కల నియంత్రణకు నిధులు లేవని చెబుతున్న మున్సిపాలిటీ రావణ వధకు నిధులు కేటాయించడంపై ఆయన ప్రశ్నించారు. రావణాసురుడు శివుని భక్తుడని, ఆయన విగ్రహాన్ని దహనం చేసే ముందు తమ అర్హతను ఆలోచించుకోవాలని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రావణ వధ కార్యక్రమంపై పునరాలోచించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెలుపల రాజు, మారపల్లె సుంధాకర్, వెంకటేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్ల పట్టివేత ఎస్సై ఎస్ఎం. నవీద్

**కృష్ణ మన నేషనలిస్ట్ న్యూస్**

కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించిన రెండు ఇసుక టిప్పర్లను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని 150 జాతీయ రహదారి గుండా కున్సి సమీపంలో టిప్పర్లు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్ , కృష్ణ పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించి TS 08 UB 5587 నంబర్ గల ఇసుక టిప్పర్‌ను డ్రైవర్ శ్రీరాములు, వాహన యజమాని వెంకటేష్, గూడెబల్లూర్గా, అదేవిధంగా KA 32 AB 5081 నంబర్ గల మరో ఇసుక టిప్పర్ నుఈ వాహనం డ్రైవర్ గురునాథ్, యజమాని శ్రీకాంత్ రాథోడ్, చించోళి, కలబురగిగా గుర్తించారు . ఆనంతరం ఆ రెండు టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలిం చినట్లు ఎస్సై పేర్కొన్నారు.ఈ రెండు ఘటనలకు సంబంధించి డ్రైవర్లు, వాహన యజ మానులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ఎం. నవీద్ తెలిపారు. ముఖ్యంగా మండలంలో అక్రమ ఇసుక రవాణా, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ నవీద్ హెచ్చరించారు.




# జర్నలిస్టుల ఆరోగ్య భద్రతపై పోస్టుకార్డు ఉద్యమం

## -ఆరోగ్య కార్డులు.. ఇండ్ల స్థలాలు.. గౌరవ వేతనాలు వెంటనే మంజూరు చేయాలి

## -రాష్ట్ర ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమం కొనసాగిస్తాం

**ఇబ్రహీంపట్నం, 05 అక్టోబర్ మన నేషనలిస్ట్**

రంగారెడ్డి జిల్లా, జర్నలిస్టుల ఆరోగ్య భద్రత, సంక్షేమం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే (హెచ్-143) ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీం పట్నం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోస్టుకార్డు ఉద్యమం నిర్వ హించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రికి పోస్టుకార్డుల ద్వారా తమ సమస్యలను తెలియజేస్తూ ప్రభుత్వానికి తమ డిమాండ్లను చేరవేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (హెచ్-143) తెంజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు వరికుప్పల అశోక్ మాట్లాడుతూ.. ప్రజా స్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఎండ, వాన, రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత ఎంతో అవసరమని పేర్కొన్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డులు అందించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటా యించాలని, జర్నలిస్టులకు గౌరవ వేతనాలు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక సంవత్స రాలుగా జర్నలిస్టులు తమ సమ స్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో పరిష్కారం లభించక పోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం



చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత, సంక్షేమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో భాగం గానే పోస్టుకార్డు ఉద్య మాన్ని చేపట్టామని అశోక్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమిం చాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా సీరియస్‌గా తీసుకోవాలి. హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, గౌరవ వేతనాలతో పాటు జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పెండింగ్ సమస్యలన్నింటినీ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే తదుపరి దశల్లో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని అశోక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్-143) తెంజు నాయకులు, ఇబ్రహీంపట్నం నియోజక వర్గానికి చెందిన జర్నలిస్టులు పాల్గొని ప్రభుత్వానికి పోస్టుకార్డులు పంపించారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

## 132 మంది లబ్ధిదారులకు రూ.1.32 కోట్ల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

**తొర్రూర్ అక్టోబర్ 05(మన నేషనలిస్ట్)**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు, కార్యాలయంలో పాలకుర్తి, నియోజకవర్గంలోని తొర్రూరు మండలం, పెద్దవంగర మండలం, రాయపర్తి మండలాలకు చెందిన132మంది,లబ్ధిదారులకు,రూ. 1,32,13,992 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పాలకుర్తి శాసనసభ్యురాలు,మామిడాల .యశస్వినిరెడ్డి పంపిణీ చేశారు.ఈ,సందర్భంగా,తొర్రూరు,మండలానికిచెందిన46మంది,లబ్ధిదారులకురూ.46,05 ,336,పెద్దవంగర మండలానికి చెందిన 64,మందిలబ్ధిదారులకు, రూ.64,07,424, రాయ పర్తి మండలానికి ,చెందిన22మంది,లబ్ధిదారులకు రూ.22,02,552 విలువైన చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ,అర్హులైనపేద,కుటుంబాలకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అందిస్తున్న ఆర్థికసహాయంఎంతో,ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమపథకాలు ఎలాంటి, ఇబ్బందులు, లేకుండా, అందేలాకృషి, చేస్తామని,పేర్కొన్నారు.కార్యక్రమంలో,కాంగ్రెస్,పార్టీ,నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రెవిన్యూ శాఖకు 5 దరఖాస్తులు

**కృష్ణ మన నేషనలిస్ట్ న్యూస్**

మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖకు సంబంధించి 5 వినతి పత్రాలు (దరఖాస్తులు) వచ్చినట్లు నోడల్ అధికారి కిషోర్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజావాణి కార్యక్రమానికి నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజల నుంచి స్వీకరించిన ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంఈఓ నిజాముద్దీన్ ,ఏఓ సుదర్శన్ గౌడ్,ఏఈఓ ఆర్డబ్ల్యూఎస్ సులోచన, అంగన్వాడి సూపర్వైజర్ అమ్మక్క తదితరులు పాల్గొన్నారు.




# రియాన్ శ్రీహన్ బాధిత కుటుంబానీ కి ఆర్థిక సహాయం అందించిన మహబూబ్ రెడ్డి

**తొర్రూర్ అక్టోబర్ 05.(మన నేషనలిస్ట్)**

తొర్రూర్ మండలం ఫతేపురం గ్రామానికి చెందిన గూడెల్లి రియాన్ శ్రీహన్ ఇటీవల మృతి చందగా తొర్రుర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి జక్కన్న మహబూబ్ రెడ్డి మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి బాధితుని కుటుంబానికి ఆర్థిక సహాయం 3000 వేల నగదు మరియు 25 కేజీల,బియ్యాన్ని,అందించారు. అనంతరం మహబూబ్ రెడ్డి మాట్లాడుతూ బాధితులకుతన వంతు సహాయంగా వారికి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ల సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పత్తేపురం గ్రామ సర్పంచ్ ఇట్టే మాధవరెడ్డి ఉపసర్పంచ్ కొండ సతీష్ వెన్నం సోమిరెడ్డి వార్డు సభ్యులు పల్లె రవి,ఎడ్ల. పద్మ, వెంకన్న, యాకన్న, రూపవతి, యుగంధర్, యర్రం రాజు యాదవ్, దామోదర్, చరణ్, యాకన్న, గూడెం వెంకన్న, శివరాత్రి.అనిల్,,బోధపల్లి .అన్వేష్, పాతూరి. సందీప్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# సల్మాన్ అఘాకు మరో షాక్..
# పాకిస్థాన్ టీ20 కెప్టెన్‌గా ఫర్హాన్..

పాకిస్థాన్ క్రికెటర్ సల్మాన్ అఘా(ఝశ్రీఋఅ చాస్త్రష్ట్రు)కు మరో షాక్ తగిలింది. ఇంగ్లండ్ పర్యటనలో మూడో టెస్టుకు స్క్వాడ్ నుంచి అతడిని తప్పించిన బోర్డు.. ఈసారి ఏకంగా కెప్టెన్సీ నుంచి తొలగించింది. టీ20 సారథిగా కొనసాగుతున్న అఘాను పక్కన పెట్టేసిన పీసీబీ.. ఓపెనర్ షహిబ్జ ఫర్హాన్‌కు బాధ్యతలు అప్పగించింది. శ్రీలంకతో సిరీస్ కోసం సోమవారం స్క్వాడ్ ప్రకటన సందర్భంగా ఫర్హాన్‌ను నయా కెప్టెన్‌గా ఎంపిక చేశారు సెలెక్టర్లు.తరచూ కెప్టెన్ల మార్పుతో వార్తల్లో నిలిచే పాకిస్థాన్ క్రికెట్‌లో మరో సంచలనం. టీ20 సారథిగా కొనసాగుతున్న సల్మాన్ అఘాపై వేటు పడింది. శ్రీలంకతో పొట్టి సిరీస్ కోసం సోమవారం సెలెక్టర్లు ఓపెనర్ షహిబ్జ ఫర్హాన్ సారథిగా తీసుకున్నారు. ఇటీవల వరసగా విఫలవుతున్న అఘా స్థానంలో.. విధ్వంసక ఆటతో అలరించే ఫర్హాన్‌కు పగ్గాలు అప్పగించారు. దాంతో.. ఇంగ్లండ్‌తో టెస్ట సిరీస్ మధ్యలోనే అతడిని స్వదేశానికి సాగనంపిన పీసీబీ ఈసారి కెప్టెన్‌గా తొలగించి పెద్ద షాకిచ్చింది.




# హైదరాబాద్‌లో ధోనీ..
## '7పాడెల్' ఫిట్‌నెస్, వెల్‌నెస్ కేంద్రం ప్రారంభించిన క్రికెట్ దిగ్గజం..




హైదరాబాద్, అక్టోబర్ 05: భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ హైదరాబాద్‌లో సందడి చేశారు. జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన '7పాడెల్ ఎంఎస్ ధోనీ' పాడెల్, ఫిట్‌నెస్, వెల్‌నెస్ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారీ దిగ్గజం. సుమారు 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో పూర్తిగా ఇండోర్‌లో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో మూడు పాడెల్ కోర్టులు, జిమ్, రికవరీ సూట్, సౌనా, ఐస్ బాత్, ఇన్‌ఫ్రారెడ్ గది, యోగా, పైలేట్స్ స్టూడియో తదితర సదుపాయాలు ఉన్నాయి.'7పాడెల్ ఎంఎస్ ధోనీ' ఫిట్‌నెస్, వెల్‌నెస్ కేంద్రం ప్రారంభం సందర్భంగా ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ.. "ఒక క్రీడను అభివృద్ధి చేసేందుకు అడ్డదారులు ఉండవు. మంచి కోర్టులను నిర్మించాలి. ఆడేవారికి అవసరమైన సదుపాయాలు కల్పించాలి. క్రీడల్లో రాణించాలి అనుకునే ప్రతి ఒక్కరికీ అవకాశం ఇవ్వాలి. అప్పుడే క్షేత్రస్థాయి నుంచి ఆ క్రీడ అభివృద్ధి చెందుతుంది. ఒక్కో నగరానికి విస్తరిస్తూ భారత్‌లో పాడెల్ ఎదుగుతుంది. ఈ క్రమంలో హైదరాబాద్ కొత్త అధ్యాయం మాత్రమే.. ఇదే చివరిది కాదు" అని పేర్కొన్నారు.పాడెల్‌పార్క్ ఇండియా సహ వ్యవస్థాపకుడు జిగర్ దోషి మాట్లాడుతూ.. "హైదరాబాద్‌లో కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కొంతకాలంగా భావిస్తున్నాం. ఇందుకు ఇప్పుడు సరైన సమయమని నిర్ణయించుకున్నాం. శారీరక వ్యాయామంతో పాటు సామాజిక అనుబంధాన్ని పెంచే క్రీడలపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. పాడెల్ ఇందుకు అనువైన క్రీడ. శిక్షణ, క్రమం తప్పకుండా ఆటలు, పోటీల నిర్వహణ ద్వారా పాడెల్ కమ్యూనిటీని విస్తరించడమే మా లక్ష్యం" అని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన '7పాడెల్ ఎంఎస్ ధోనీ' పాడెల్, ఫిట్‌నెస్, వెల్‌నెస్ కేంద్రంలో ఆటగాళ్లు, సందర్శకుల కోసం కెఫే, ప్రత్యేక వీక్షణ గ్యాలరీని కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. శిక్షణ పొందిన కోచ్‌లతో పాడెల్ శిక్షణతో పాటు స్థానిక స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు సంస్థ తెలిపింది.ప్రస్తుతం ముంబై, పుణె, బెంగళూరు, చెన్నై, దిల్లీలో 7పాడెల్‌కు 50కి పైగా సొంత, నిర్వహణలోని కోర్టులు ఉన్నాయని సంస్థ తెలిపింది. వీటి ద్వారా 55 వేల మందికి పైగా ఆటగాళ్లు అనుసంధానమయ్యారని పేర్కొంది. తాజాగా హైదరాబాద్‌ను ఈ నెట్‌వర్క్‌లో చేర్చామని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. కొచ్చి, చెన్నై, జైపూర్, ఢిల్లీ ఎన్‌సీఆర్, కోయంబత్తూర్ తదితర ప్రాంతాల్లోనూ విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వారు పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ప్రస్తుతం 1.25 లక్షల మందికి పైగా పాడెల్ ఆటగాళ్లు ఉన్నట్లు అంచనా. పాడెల్‌పార్క్ ఇండియా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 320కి పైగా కోర్టులను నిర్మించగా, 2027 చివరి నాటికి వాటి సంఖ్యను 500కు పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సంస్థ తెలిపింది.



# ప్రపంచకప్‌కు పాండ్యా కీలకం..
## ఫిట్‌గా ఉంచడమే అసలు సవాల్: గంగూలీ

- నితీశ్ రెడ్డి ప్రత్యామ్నాయంగా ఉండొచ్చన్న గంగూలీ
- జడేజా కూడా మరో ఆప్షన్ అన్న మాజీ కెప్టెన్
- సీమింగ్ ఆల్‌రౌండర్ అవసరమన్న గంగూలీ
- తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో ఆడడం మంచిదేనని వ్యాఖ్య
- దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని వెల్లడి

2027 ప్రపంచకప్ అక్టోబర్ 2 నుంచి నవంబర్ 21 వరకు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియాలో జరగనుంది. పాండ్యా ఇప్పటికే 2019, 2023 ప్రపంచకప్‌ల్లో భారత్ తరఫున ఆడాడు. 2023లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంగా చీలమండ గాయం కావడంతోర్నీకి దూరమయ్యాడు."ప్రపంచకప్‌లో భారత జట్టు సమతూకానికి హార్దిక్ చాలా ముఖ్యం. అతడిని మైదానంలో ఫిట్‌గా ఉంచడం గంభీర్, టీమ్ ముందున్న పెద్ద సవాల్. అతడు తగినంత క్రికెట్ ఆడటం లేదు. ఒకవేళ హార్దిక్ అందుబాటులో లేకపోతే నితీశ్ రెడ్డి తర్వాతి ప్రత్యామ్నాయం. కానీ నితీశ్‌ను హార్దిక్‌కు ప్రత్యామ్నాయంగా చూడాలంటే అప్పటివరకు అతడు వరుసగా క్రికెట్ ఆడాలి" అని గంగూలీ జియోస్టార్‌తో అన్నాడు.రవీంద్ర జడేజా కూడా మరో ప్రత్యామ్నాయమని గంగూలీ పేర్కొన్నాడు. అయితే దక్షిణాఫ్రికాలో అక్టోబర్‌లో జరిగే ప్రపంచకప్‌లో సీమింగ్ ఆల్‌రౌండర్ అవసరం ఉంటుందని వివరించాడు. భారత టాప్-5 బ్యాటర్లలో ఎవరూ బౌలింగ్ చేయకపోవడంతో ఐదు లేదా ఆరో బౌలింగ్ ఆప్షన్‌ను ఎక్కడి నుంచో తీసుకురావాల్సి ఉంటుందని చెప్పాడు.భారత్ తన తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో ఆడనుండటంపైనా గంగూలీ స్పందించాడు. తొలి మ్యాచ్‌లోనే బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవడం మంచిదేనన్నాడు. రెండో దశలో దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్ కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పాడు. సొంత గడ్డపై జరిగే ప్రపంచకప్‌కు దక్షిణాఫ్రికా బలమైన జట్టుతో వస్తుందని పేర్కొన్నాడు.మాజీ వికెట్‌కీపర్ పార్థివ్ పటేల్ కూడా షెడ్యూల్‌పై స్పందించాడు. ఆరంభంలోనే రెండు కఠినమైన మ్యాచ్‌లు ఆడటం ద్వారా జట్టు కాంబినేషన్‌ను పరీక్షించుకోవచ్చని, కీలక ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఫామ్, వర్క్‌లోడ్‌ను అవసరానికి తగ్గట్టు నిర్వహించవచ్చని చెప్పాడు..రవీంద్ర జడేజా కూడా మరో ప్రత్యామ్నాయమని గంగూలీ పేర్కొన్నాడు. అయితే దక్షిణాఫ్రికాలో అక్టోబర్‌లో జరిగే ప్రపంచకప్‌లో సీమింగ్ ఆల్‌రౌండర్ అవసరం ఉంటుందని వివరించాడు. భారత టాప్-5 బ్యాటర్లలో ఎవరూ బౌలింగ్ చేయకపోవడంతో ఐదు లేదా ఆరో బౌలింగ్ ఆప్షన్‌ను ఎక్కడి నుంచో తీసుకురావాల్సి ఉంటుందని చెప్పాడు.భారత్ తన తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో ఆడనుండటంపైనా గంగూలీ స్పందించాడు. తొలి మ్యాచ్‌లోనే బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవడం మంచిదేనన్నాడు. రెండో దశలో దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్ కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పాడు. సొంత గడ్డపై జరిగే ప్రపంచకప్‌కు దక్షిణాఫ్రికా బలమైన జట్టుతో వస్తుందని పేర్కొన్నాడు మాజీ వికెట్‌కీపర్ పార్థివ్ పటేల్ కూడా షెడ్యూల్‌పై స్పందించాడు. ఆరంభంలోనే రెండు కఠినమైన మ్యాచ్‌లు ఆడటం ద్వారా జట్టు కాంబినేషన్‌ను పరీక్షించుకోవచ్చని, కీలక ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఫామ్, వర్క్‌లోడ్‌ను అవసరానికి తగ్గట్టు నిర్వహించవచ్చని చెప్పాడు.అతడు తగినంత క్రికెట్ ఆడటం లేదు. ఒకవేళ హార్దిక్ అందుబాటులో లేకపోతే నితీశ్ రెడ్డి తర్వాతి ప్రత్యామ్నాయం. కానీ నితీశ్‌ను హార్దిక్‌కు ప్రత్యామ్నాయంగా చూడాలంటే అప్పటివరకు అతడు వరుసగా క్రికెట్ ఆడాలి" అని గంగూలీ జియోస్టార్‌తో అన్నాడు.రవీంద్ర జడేజా కూడా మరో ప్రత్యామ్నాయమని గంగూలీ పేర్కొన్నాడు.ఆరంభంలోనే రెండు కఠినమైన మ్యాచ్‌లు ఆడటం ద్వారా జట్టు కాంబినేషన్‌ను పరీక్షించుకోవచ్చని, కీలక ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఫామ్, వర్క్‌లోడ్‌ను అవసరానికి తగ్గట్టు నిర్వహించవచ్చని చెప్పాడు..

# మిస్టర్ 360ని తప్పించిన ముంబై..
# మాత్రేకు వైస్ కెప్టెన్సీ..




భారత టీ20 కెప్టెన్సీ కోల్పోయిన సూర్యకుమార్ స్క్వాడ్ నుంచి తప్పించింది ముంబై క్రికెట్ సంఘం. రంజీ ట్రోఫీ తొలి మ్యాచ్‌కు ఎంపిక చేసిన బృందంలో ఈ మిస్టర్ 360కి చోటు దక్కలే. ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించిన ఆయుశ్ మాత్రేకు వైస్ కెప్టెన్సీ అప్పగించారు సెలెక్టర్లు. ముంబై స్క్వాడ్‌కు సిద్దేశ్ లాడ్ కెప్టెన్ సారథ్యం వహించనుండగా టీమిండియా స్టార్ యశస్వీ జైస్వాల్ ఓపెనర్‌గా ఎంపికయ్యాడు.రంజీ ట్రోఫీ కోసం సోమవారం ముంబై సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు. ఆశ్చర్యంగా సూర్యకుమార్ యాదవ్‌కు మాత్రం చోటు లభించలేదు. టీ20 కెప్టెన్సీ పోగొట్టుకున్న అతడు రంజీలో తొలి మ్యాచ్‌కు ఎంపిక చేసిన బృందంలో లేకపోవడం అభిమానులను షాక్‌కు గురి చేస్తోంది. దాంతో.. తదుపరి మ్యాచులకు సూర్యను తీసుకుంటారా? పక్కనపెట్టేస్తారా? అనేది తెలియాల్సి ఉంది. అయితే.. సూర్యనే తనను పరిగణించవద్దని సెలెక్టర్లు చెప్పాడని వినికిడి.ఇదే విషయంపై ముంబై సెలెక్షన్ కమిటీ చీఫ్ రాజేశ్ పవార్ మాట్లాడుతూ.. సూర్య బిగ్ మ్యాచ్ ప్లేయర్. గతంలో తాను నిరూపించుకున్నాడు కూడా. అయితే.. అతడు రెడ్ బాల్ క్రికెట్‌లో లయ అందుకునేందుకు కొంత సమయం ఇవ్వాలనుకుంటున్నాం. ఎందుకంటే.. గత 18 నెలల్లో సూర్య ఒక్క టెస్టు కూడా ఆడలే అని పేర్కొన్నాడు.టాపార్డర్‌లో సారథి సిద్దేశ్ లాడ్, యశస్వీ.. వైస్ కెప్టెన్ ఆయుశ్ మాత్రేలు ఉండగా.. ఖాన్ బ్రదర్స్ మిడిలార్డర్‌లో చోటు దక్కించుకున్నారు. బౌలింగ్ దళంలో డిసౌజా, తరమలే, ములనీ, దేశ్‌పాండే, అవస్థిలు ఎంపికయ్యారు. రికార్డు స్థాయిలో 42సార్లు రంజీ ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఈసారి తొలిపోరులో ఛండీగఢ్‌ను ఢీకొట్టనుంది. వాంఖడే స్టేడియంలో అక్టోబర్ 11న ఈమ్యాచ్ జరుగనుంది.ముంబై స్క్వాడ్ : సిద్దేశ్ లాడ్(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, ఆయుశ్ మాత్రే(వైస్ కెప్టెన్), దివ్యాన్ష్ సక్సేనా, ముషీర్ ఖాన్, సర్ఫరాజ్ ఖాన్, సువెద్ పార్కర్, ఆకాశ్ ఆనంద్(వికెట్ కీపర్), హార్దిక్ తోమ్రే(వికెట్ కీపర్), షామ్స్ ములానీ, తనుష్ కొతియన్, అథర్వ అంకొలెల్కర్, తుషార్ దేశ్‌పాండే, మోహిత్ అవస్థి, సిల్వెస్టర్ డిసౌజా, ఓంకార్ తరమలే.

# మూడేళ్లకు పిలుపు.. టీమిండియా కెప్టెన్‌గా భువనేశ్వర్..




భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ కు బంపర్ ఆఫర్ వచ్చింది. ఫ్రాంచైజీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న అతడు ఏకంగా టీమిండియాకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అలాఅనీ బీసీసీఐ, సెలెక్టర్లు భువిని సారథిగా ప్రకటించలేదు. మరి ఇదెలా సాధ్యం? అని ఆశ్చర్యపోతున్నారా. మీరు నోరెళ్లబెడుతున్నట్టు.. ఇండియాలో కాదు విదేశీ లీగ్‌లో భారత బృందానికి వెటరన్ స్పీడ్‌స్టర్ కెప్టెన్సీ వహించనున్నాడు. హాంకాంగ్ సిక్సెస్-2026 ఎడిషన్ కోసం ప్రకటించిన భారత స్క్వాడ్‌కు అతడు సారథ్యం వహించనున్నాడు.ఒకప్పుడు భారత జట్టులో ప్రధాన పేసర్‌గా కొనసాగిన భువనేశ్వర్ కుమార్ మరోమారు కీలక పాత్ర పోషించనున్నాడు. బీసీసీఐ, సెలెక్టర్ల పిలుపు కోసం మూడేళ్లకు ఎదురుచూసి అలసిపోయిన అతడికి విదేశీ లీగ్‌లో కెప్టెన్సీ దక్కింది. అది కూడా భారత బృందానికి నాయకుడిగా. హాంకాంగ్ సిక్సెస్ -- 2026 ఎడిషన్ కోసం భువి సారథిగా ఎంపికయ్యాడు. ప్రతి జట్టులో ఆరుగురు మాత్రమే ఉండే ఈ టోర్నీలో.. అతడు కృనాల్ పాండ్యా, నటరాజన్, త్రిపాఠి, తెవాటియా, నితీశ్, శశాంక్ సింగ్‌లతో కూడిన బృందాన్ని నడిపించనున్నాడు.

# ఆదాయపు పన్ను సోదాలపై రకుల్ ప్రీత్ సింగ్ క్లారిటీ..

## వాటితో నాకు ఎలాంటి సంబంధం లేదు



హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ పేరు ఇటీవల వార్తలలో తెగ నిలుస్తుంది. ఆదాయపు పన్ను శాఖ సోదాలకు సంబంధించి కూడా రకుల్ హాట్ టాపిక్‌గా మారింది. అయితే తనపై వస్తున్న వార్తలపై రకుల్ స్పందిస్తూ.. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘ వివరణ ఇచ్చింది. ఆ సోదాలకు నాకు ఎలాంటి సంబంధం లేదు అని రకుల్ ప్రీత్ సింగ్ స్పష్టం చేసింది. వాస్తవాలను నిర్ధారించుకోకుండా తన పేరును ఈ వ్యవహారంతో ముడిపెట్టి వార్తలు ప్రచురించారని ఆమె పేర్కొంది. ఇలాంటి తప్పుడు ప్రచారం తన ప్రతిష్ఠను దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేసింది. తాను సాయుధ దళాల కుటుంబ నేపథ్యం నుంచి వచ్చానని, ఎంతో కష్టపడి తన కెరీర్‌ను నిర్మించుకున్నానని రకుల్ తెలిపింది.తనకు 20 ఏళ్ల వయసు నుంచే పన్నులు చెల్లిస్తున్నానని పేర్కొంది. చట్టబద్ధంగా తన ఆర్థిక వ్యవహారాలను నిర్వహిస్తున్నానని ఆమె చెప్పింది. అంతేకాకుండా అక్రమ విదేశీ నగదు బదిలీలతో తనకు ఎలాంటి సంబంధం లేదని రకుల్ స్పష్టం చేసింది. వ్యక్తిగతంగా కానీ, ఏదైనా నిర్మాణ సంస్థ తరపున కానీ ఇలాంటి అక్రమ లావాదేవీల్లో తాను పాల్గొనలేదని వెల్లడించింది. భారత్‌లో కానీ, విదేశాల్లో కానీ మరెవరిపేరుతోనైనా బినామీ ఆస్తులు కలిగి ఉన్నానన్న ప్రచారాన్ని కూడా ఆమె ఖండించింది. తనపై వచ్చిన వార్తలను "తప్పుడు, దురుద్దేశపూరితమైన, ఊహాజనిత కథనాలు"గా రకుల్ అభివర్ణించింది. ఇలాంటి వార్తలను ప్రచురించిన వారు వాటిని ఉపసంహరించుకుని వాస్తవాలను స్పష్టం చేయాలని ఆమె కోరింది.మీడియా సంస్థల వాణిజ్య ప్రయోజనాల కోసం వాస్తవాలను పక్కన పెట్టకూడదని రకుల్ పేర్కొంది. వార్తల కోసం, వాణిజ్య ఒత్తిళ్లు, ఒక వ్యక్తి ప్రతిష్ఠ, వాస్తవాలు, జీవనోపాధిపై ప్రభావం చూపే స్థాయికి వెళ్లకూడదని ఆమె సూచించింది. తనపై వస్తున్న ప్రచారానికి సంబంధించి రాకుల్ ప్రీత్ సింగ్ ఇలా తన వాదనను బహిరంగంగా వెల్లడించడంతో.. ఈ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదన్న విషయాన్ని ఆమె స్పష్టం చేసినట్లయింది.

# సూరి సినిమాకు సుహాస్ విలనిజం..

## రూ.150 కోట్ల బ్లాక్‌బస్టర్ 'మండాడి' ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్




తమిళ నటుడు సూరి, టాలీవుడ్ యంగ్ హీరో సుహాస్ కాంబినేషన్‌లో తెరకెక్కిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'మండాడి' థియేటర్లలో సంచలన విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. మతిమారన్ పుగళేంది దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి ఏకంగా రూ.150 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు రాబట్టినట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఇప్పుడు ఈ బ్లాక్‌బస్టర్ సినిమా ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. 'మండాడి' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 8, 2026 నుంచి 'మండాడి' స్ట్రీమింగ్ కానుంది. తొలుత అక్టోబర్ 9న ఓటీటీలోకి వస్తుందనే ప్రచారం జరిగింది. అయితే ఆ తేదీ కంటే ఒక రోజు ముందుగానే ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నెట్‌ఫ్లిక్స్ నిర్ణయించింది.తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లోనూ ఈ సినిమా అందుబాటులోకి రానుంది. దీంతో థియేటర్లలో సినిమా మిస్ అయిన ప్రేక్షకులతో పాటు, సుహాస్ విలనిజాన్ని ఓటీటీలో చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు ఆడియన్స్‌కు కూడా ఇది గుడ్‌న్యూస్ అని చెప్పొచ్చు. కార్తీ హీరోగా నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'సర్దార్ 2' తో పోటీగా థియేటర్లలోకి వచ్చిన 'మండాడి' అనూహ్యంగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటింది. గ్రామీణ నేపథ్యంలో సాగే కథ, సంప్రదాయ పడవల పోటీ, స్పోర్ట్స్ అంశాలు, మైండ్ గేమ్స్, యాక్షన్ సన్నివేశాలను దర్శకుడు మతిమారన్ పుగళేంది ఆసక్తికరంగా తెరకెక్కించినట్లు ప్రేక్షకుల నుంచి స్పందన వచ్చింది.ముఖ్యంగా సూరి పోషించిన పాత్రకు, కథలోని సంఘర్షణకు మంచి ఆదరణ లభించింది. పెద్ద సినిమాల మధ్య విడుదలైనప్పటికీ 'మండాడి' ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడమే కాకుండా భారీ వసూళ్లు సాధించడం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది.

# మళ్లీ వాయిదా పడిన 'ఆదర్శ కుటుంబం ..

## అసలు కారణం ఇదే, కొత్త రిలీజ్ డేట్ ఎప్పుడంటే

విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం' మరోసారి వాయిదా పడింది. కొంతకాలంగా ఈ సినిమా విడుదలపై సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుండగా.. తాజాగా నిర్మాత నాగవంశీ అధికారికంగా స్పందించి వాయిదా విషయాన్ని వెల్లడించారు. దీంతో ఈ సినిమా ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే ఆసక్తి నెలకొంది. 'ఆదర్శ కుటుంబం' విడుదల వాయిదా వేయడానికి ప్రధాన కారణం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యం కావడమేనని నిర్మాత నాగవంశీ తెలిపారు. కొన్ని సాంకేతిక పనులు మరో నాలుగైదు రోజులు ఆలస్యమవుతున్న నేపథ్యంలో అనుకున్న సమయానికి సినిమాను విడుదల చేయడం కంటే.. పూర్తి నాణ్యతతో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడమే మంచిదని చిత్రబృందం నిర్ణయించినట్లు చెప్పారు.సినిమా అవుట్‌పుట్‌పై టీమ్ పూర్తిగా సంతృప్తి చెందిన తర్వాతే దాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తున్నామని నాగవంశీ వెల్లడించారు. సినిమా కాపీ చూసిన తర్వాత టీమ్ అంతా సంతృప్తిగా ఉందని భావించినప్పుడే విడుదల చేస్తామని, అందుకోసం కొంత సమయం తీసుకోవడం తప్పేమీ కాదని పేర్కొన్నారు. వెంకటేశ్--త్రివిక్రమ్ కాంబినేషన్‌పై భారీ అంచనాలు ఉండటంతో 'ఆదర్శ కుటుంబం' విడుదల తేదీపై మొదటి నుంచీ ఆసక్తి నెలకొంది. తొలుత ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్రకటించారు. అయితే ఆ తేదీ నుంచి అక్టోబర్ 9కి వాయిదా వేశారు. ఇప్పుడు మరోసారి విడుదల వాయిదా పడింది.కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాత నాగవంశీ తెలిపారు. దీంతో ఈ సినిమా అక్టోబర్‌లోనే వస్తుందా? లేక మరింత ముందుకు వెళ్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.వెంకటేశ్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న తొలి చిత్రమిది కావడంతో 'ఆదర్శ కుటుంబం'పై అభిమానుల్లో మొదటి నుంచీ భారీ అంచనాలు ఉన్నాయి.



# జైలర్ 2 ట్రైలర్ వచ్చేసింది..

## మరోసారి గ్యాంగ్‌స్టర్ల భరతం పట్టిన సూపర్ స్టార్..!



సినీ అభిమానులు ఎదురు చూస్తున్న జైలర్ 2 ట్రైలర్ వచ్చేసింది. సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, నెల్సన్ దర్శకత్వంలో వస్తున్న వస్తున్న ఈ చిత్రం ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ సిరీస్‌లో రిటైర్డ్ జైలర్ పాత్రలో ఒదిగిపోయిన రజనీ.. ఈసారి అండర్ వరల్డ్ ముప్పును ఎలా ఎదుర్కొన్నాడు? అనేది కథాంశం. జైలర్‌లో టైగర్ ముత్తువేల్ పాండ్యన్‌గా విగ్రహాల అక్రమ రవాణా మూఠా పీచమణిచిన రజనీ ఈ దఫా.. డ్రైవర్ పాత్రలో నటించారు. గ్యాంగ్‌స్టర్ల నుంచి తన కుటుంబాన్ని ఎలా కాపాడుకున్నాడు? ఈ క్రమంలో విలన్ దిలీప్(సూరజ్ వెంజరమూడు) ఆట ఎలా కట్టించాడు? అనేది ఆసక్తి రేపుతోంది.జైలర్‌లో కన్న కొడుకు కుట్రను ఛేదించిన ముత్తువేల్ పాండ్యాన్‌గా అలరించిన రజనీకాంత్ జైలర్ 2లోనూ అదే స్టయిల్, ఎనర్జీతో పూనకాలు తెప్పించనున్నారు. సోమవారం విడుదలైన ట్రైలర్ చూస్తే ఆ విషయం అందరికీ అర్థమవుతుంది. తన కోసం వెతుకుతున్న గ్యాంగ్‌స్టర్లను ఒక్కచోట చేర్చి.. బాంబు పెట్టి పేల్చేయడమే ఇప్పటి ట్రెండ్ అంటూ రజనీ చెప్పిన డైలాగ్ అదిరింది. ఇక విలక్షణ నటుడైన సూరజ్ వెంజరమూడు దీపక్ అనే విలన్ పాత్రలో రజనీకి సవాల్ విసరుతాడు.

# నా పేరు వాడి నా జీవితానికి అన్యాయం చేయొద్దు..

## బండ్ల గణేశ్ ఆవేదన



ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ సోషల్ మీడియా వేదికగా చేసిన ఓ తాజా పోస్టు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. తన పేరును అనవసరమైన ప్రచారాలకు, చర్చలకు ఉపయోగించవద్దంటూ ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన జీవితానికి ఇబ్బందులు కలిగించేలా తన పేరును ఉపయోగించొద్దని చేతులెత్తి వేడుకున్నారు. సోమవారం సోషల్ మీడియాలో స్పందించిన బండ్ల గణేశ్.. తనకు ఎలాంటి పదవులు, హోదాలపై ఆసక్తి లేదని స్పష్టం చేశారు. తన పేరు చుట్టూ జరుగుతున్న చర్చలు, ప్రచారాల వల్ల తాను ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన పోస్టు ద్వారా చెప్పుకొచ్చారు.దయచేసి మీ టైమ్‌పాస్ కోసం నా పేరు వాడి, నా జీవితానికి అన్యాయం చేయొద్దని చేతులెత్తి నమస్కరిస్తున్నాను అంటూ బండ్ల గణేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. తనకు ఎలాంటి పదవుల మీద కానీ, హోదాల మీద కానీ వ్యామోహం లేదని స్పష్టం చేశారు. అంతేకాకుండా మరే ఇతర విషయాలపైనా తనకు ఎలాంటి ఆశలు లేవని ఆయన తెలిపారు. లేనిపోని విషయాలు మాట్లాడి తన పేరును ఉపయోగించడంతో తనకు ఇబ్బందులు కలుగుతున్నాయని, అలాంటి ప్రచారాలకు దూరంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు.అయితే బండ్ల గణేశ్ ఈ వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి చేశారనే దానిపై మాత్రం స్పష్టత లేదు. ఆయన తన పోస్టులో ఎవరిపేరును ప్రస్తావించలేదు. దీంతో ఆయన తాజా వ్యాఖ్యల వెనుక అసలు కారణం ఏమిటనే దానిపై సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. తనకు పదవులు, హోదాలపై ఆసక్తి లేదని ప్రత్యేకంగా చెప్పడంతో.. ఆయన రాజకీయ లేదా ఇతర పదవులకు సంబంధించిన ప్రచారాలను ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారా? అనే చర్చ కూడా జరుగుతోంది. అయితే దీనిపై బండ్ల గణేశ్ ఎలాంటి వివరణ ఇవ్వలేదు. సాధారణంగా సోషల్ మీడియాలో తనదైన శైలిలో స్పందించే బండ్ల గణేశ్.. ఈసారి మాత్రం చాలా భావోద్వేగంగా తన అభ్యర్థనను వెల్లడించడం గమనార్హం. "నా జీవితానికి అన్యాయం చేయొద్దు" అంటూ ఆయన చేసిన విజ్ఞప్తి ప్రస్తుతం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656